


# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 6 ఆగష్టు , 2025 | 16 పేజీలు


## ఇంతింతై.. వటుడింతై...

పవిత్ర పుణ్య క్షేత్రమైన కాళేశ్వర-ముక్తీశ్వర ఆలయంలో ఒకే ఒక్కరి మూలంగా అంతా అవినీతిమయంగా మారిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇంతింతై..వటుడింతై అన్నట్లుగా కాళేశ్వర-ముక్తీశ్వర ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఓ కీలకమైన ఉద్యోగి వాలకం అన్నట్లుగా కాళేశ్వర గ్రామ ప్రజలు, సోషల్ మీడియా వేదికగా ఆరోపించడం గమనార్హం. దేవస్థానానికి సంబంధించిన ప్రతి పనిలో తన ప్రమేయం ఖచ్చితంగా ఉండాలనే హుకుం జారీ చేస్తున్నట్లు సమాచారం. అతగాడి వక్రబుద్ధి ఆది నుండి వివాదస్పదుడే. ఎన్ని మెమోలు జారీ చేసిన కాళేశ్వరం గ్రహణం మాత్రం తనను వీడకుండా చూసుకుంటూ ముందుకు సాగుతుండడం తన స్టైల్. ఏదైనా సమస్య వాటిల్లితే దానిని ఇట్టే పరిష్కరించుకోగలిగిన సమర్థుడట.

కాళేశ్వరం, ప్రభాతవార్త





# నేనంతే

- కాళేశ్వర ఆలయంలో అన్నింట్లో ఆయనే..!?
- నన్ను కాదని ఎవరూ సాగలేరనే హుకూం..
- ఆది నుండి అన్నింట్లో అతను వివాదస్పదుడే..
- టెండర్ల నిర్వహణలో ఆయనదే కీలక పాత్రేనట..!

2 లో..

## ఆయన కన్నుపడితే అట్టి పని కావల్సిందే..

## చెత్త తరలింపు వాహనాల సమాచారం ఐసిసిసికి అనుసంధానం చేయాలి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**ఐసిసిసి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్**



2వ పేజీలో...

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త : చెత్త తరలింపు వాహనాల సమాచారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి)కి అనుసంధానం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయంలో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహణ తీరును అధికారులు సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు.

## మోటర్లు పాడై పోయినా బీఆర్ఎస్‌కు సోయి లేదా..?


- *కాళేశ్వరం ప్రాజెక్టుతో లక్ష 37 వేల కోట్ల ప్రజాధనం లూటీ..!*
- *బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే బాహుబలి మోటర్ల మునక*
- **కాళేశ్వరం ప్రాజెక్టుతో ఇక్కడి రైతులకు నీరందలేదు..**
- *ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిస్తేనే రాజభోగాలు అనుభవిస్తున్నారు*
- **కాళేశ్వరం ప్రాజెక్టుతో కమీషన్‌ల రూపేనా కోట్లు దండుకున్నారు..**



2వ పేజీలో...

కాళేశ్వరం, ప్రభాతవార్త : ఎన్నో ఆశలతో, ఆశయాలతో ఏర్పడిన తెలంగాణలో మాయమాటలు చెప్పి, మోసపూరితమైన మాటలు చెప్పి టిఆర్ఎస్‌గా అధికారంలోకి వచ్చిన కేసిఆర్ ప్రభుత్వం వచ్చిందని ఎస్సీ సెల్ మహదేవపూర్ మండల అధ్యక్షుడు లేతకరి రాజబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, ఎన్ఆర్ఇజిఎస్ రాష్ట్ర డైరెక్టర్ దండు రమేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు, కాటారం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్యలు మాట్లాడారు.

## కేంద్ర మంత్రిని కలిసిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు



2వ పేజీలో...

భూపాలపల్లి, ప్రభాతవార్త న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను మంగళవారం కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# మోటర్లు పాడై పోయినా సోయి బిఆర్ఎస్‌కు లేదా..?

- కాళేశ్వరం ప్రాజెకుత్తో లక్ష37వేల కోట్ల ప్రజాధనం లూటీ..!
- బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే బాహుబలి మోటర్ల మునక
- కాళేశ్వరం ప్రాజెక్టుతో ఇక్కడి రైతులకు నీరందలేదు..
- ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిస్తేనే రాజభోగాలు అనుభవిస్తున్నారు
- కాళేశ్వరం ప్రాజెక్టుతో కమీషన్‌ల రూపేనా కోట్లు దండుకున్నారు
- దండు రమేష్, కోట రాజబాపు, పంతకాని తిరుమల-సమ్మయ్యల ధ్వజం

**కాళేశ్వరం, ఆగష్టు 5, ప్రభాతవార్త :**

ఎన్నో ఆశలతో, ఆశయాలతో ఏర్పడిన తెలంగాణలో మాయమాటలు చెప్పి, మోసపూరితమైన మాటలు చెప్పి టిఆర్ఎస్‌గా అధికారంలోకి వచ్చిన కేసిఆర్ ప్రభుత్వం వచ్చిందని ఎస్సీ సెల్ మహదేవపూర్ మండల అధ్యక్షుడు లేతకరి రాజబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు, ఎన్ఆర్ఇజిఎస్ రాష్ట్ర డైరెక్టర్ దండు రమేష్, జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ కోట రాజబాపు, కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్యలు మాట్లాడారు. కన్నెపల్లి లక్ష్మీ పంప్‌హౌజ్‌ను కాంగ్రెస్ నాయకులు సందర్శించి బిఆర్ఎస్ నాయకులు విమర్శించిన దానికి ధీటుగా బదులిచ్చారు. వారు మాట్లాడుతూ..జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసినటువంటి కాళేశ్వరం ప్రాజెక్టును అశాస్త్రీయంగా, ఇంజనీరింగ్ కానప్పటికీని దొర అనే అహంకారంతో, నేను ముఖ్యమంత్రిని నేను చెప్పిందే చేయాలనే ఆలోచనతో కేసిఆర్ అస్తవ్యస్థంగా, అడ్డదిడ్డంగా ఆయనకు ఇష్టం వచ్చినట్లుగా ప్రాజెక్టు కట్టి తెలంగాణ ప్రజల ప్రజాధనాన్ని లక్ష37వేల కోట్ల రూపాయల దుర్వినియోగం చేసి ప్రాజెక్టు కట్టడం జరిగిందని ఆరోపించారు. సోమవారం బిఆర్ఎస్‌కు చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు వీరంతా వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుతో ఇబ్బందులకు గురి చేస్తూ అన్యాయానికి గురి చేస్తుందని అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. ఈప్రాంతంలోని పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల ప్రజలకు కాళేశ్వరం ప్రాజెక్టుతో సాగునీరు, తాగునీరు ఇచ్చిన దాఖలాలు లేవని ఈవిషయం ఇక్కడి ప్రజలందరికీ తెలుసనని అన్నారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం తీరువల్ల రైతులకు, ప్రజలకు తాగు, సాగునీరందించడం లేదని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పాటు ఇతర ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, బిఆర్ఎస్‌కు చెందిన వారు అనడం సిగ్గుమాలిన చర్యగా పేర్కొన్నారు. ఈప్రాంతంలో ఉండి నేను బహుజనవాదిని, గూనపెంకల ఇండ్లల పెరిగినా, అంబలి తాగి బతికినా అని చెప్పుకుంటూ ఒక్కసారి ఎమ్మెల్యే అయినా వారి ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం ఎలా ఉందో ఒకసారి అందరూ గుండెలపై చేయి వేసుకొని ఆలోచించుకోవాలన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిస్తేనే గృహాలు, మూడు రాష్ట్రాల్లో ఫాంహౌజ్‌లు, వందల ఎకరాల వ్యవసాయ భూములు ఎక్కడి నుంచి వచ్చాయో, 60,70లక్షల కార్లు ఎక్కడి నుండి వచ్చాయో, ఐపిఎస్ అల్లుడు కూడా ఎక్కడ ఇనుండి వచ్చాడు అని ప్రశ్నించారు. అశాస్త్రీయంగా కట్టిన ప్రాజెక్టు వల్ల రెండు జిల్లాలకు సాగు, తాగుకు కానీ సుక్కనీరు ఇవ్వక పోయారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే బాహుబలి మోటార్లు



మునిగిపోయి కాంక్రీటు వాలు కూడా కూలిపోయిందనే విషయం బిఆర్ఎస్ నాయకులకు సోయి లేదా అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో బంద్ అయి పోయినా మోటర్లు రిపేర్లు చేయకపోగా ప్రస్తుతం మోటార్లు ఆన్ చేయాలంటూ నిరసనలు చేయడం అవివేకమన్నారు. దీంతో బిఆర్ఎస్ నాయకులకు ఎంత తెలివి ఉందో ఇట్టే అర్థమైపోతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుతో కరెంటు బిల్లు ఒక రైతు ఎకరం పంట తీస్తే ఎంత వస్తుందో అంత కరెంటు బిల్లు వస్తుందని నీటిపారుదల శాఖ నిపుణులే ఆనాడు చెప్పారన్నారు. ఇంత కాస్లీ వ్యవసాయం ప్రపంచంలోని ఏదేశాలలో ఎక్కడా కూడా చేయడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ రావడంతో కేసిఆర్ కుటుంబంతో పాటు బిఆర్ఎస్ నాయకులు కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కమీషన్‌ల రూపేనా లక్షల కోట్ల రూపాయలు సంపాదించుకోవడానికే ప్రాజెక్టులు కట్టారనేది వాస్తవం అని అన్నారు. సైంటిఫికల్ బిఆర్ఎస్‌కు తెలివి ఉంటే ఇల్లు కట్టుకునేప్పుడు 8ఫిల్లర్‌లు వేసుకున్నప్పుడు అందులో ఒక ఫిల్లర్ కుంగిపోతే ఇల్లు నిలబడుతుందా అని ప్రశ్నించారు. అదేవిధంగా పదేండ్లు ప్రభుత్వంలో ఉన్నవారు కుంగిపోయిన ప్రాజెక్టుపై ఆలోచన చేసుకోక మాట్లాడడం సిగ్గుపడాల్సిన అవసరం ఉందన్నారు. భూములను దొంగరాత్రి వచ్చి ఈప్రాంతంలోని రైతుల భూములను ఇష్టం వచ్చిన ధరలకు కొల్లగొట్టి భూసేకరణ చేసిన చరిత్రలు బిఆర్ఎస్ నాయకులవి అని అన్నారు. ఈప్రాజెక్టు వల్ల ఈప్రాంతంలోని భవిష్యత్‌ను కోల్పోయారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ఒక చరిత్ర అని, స్వతంత్రానికి ముందే కట్టిన కడెం ప్రాజెక్టు ఇప్పటి వరకు చెక్కు చెదరలేదని, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే కట్టిందన్నారు. ఈప్రాంతంలో ఉన్నటువంటి సహజవనరులను దోచుకోవడానికే కేసిఆర్ కుటుంబం ఆలోచన చేసిందని అన్నారు. సమావేశంలో వారితో పాటు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంగోతు సుగుణ, యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, సీనీయర్ నాయకులు విలాస్ రావు, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అశోక్, మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత-నాగరాజు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకర్, బందెల సత్తమ్మ, ప్రచార కార్యదర్శి షేక్ షకీల్, యువ నాయకులు మాచర్ల అరుణ్, నిట్టూరి నగేష్, కుదురుపల్లి మాజీ సర్పంచ్ కోట లక్ష్మీ సమ్మయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

# ఇంతింతై..వటుడింతై...

-కాళేశ్వర ఆలయంలో అన్నింట్లో ఆయనే..!?
-నన్ను కాదని ఎవరూ సాగలేరనే హుకూం..
-ఆయన కన్నుపడితే అట్టి పని కావల్సిందే..
-ఆది నుండి అన్నింట్లో అతను వివాదస్పదుడే..
-టెండర్ల నిర్వహణలో ఆయనదే కీలక పాత్రేనట..!

**కాళేశ్వరం, ఆగష్టు 5, ప్రభాతవార్త :** పవిత్ర పుణ్య క్షేత్రమైన కాళేశ్వర-ముక్తీశ్వర ఆలయంలో ఒకే ఒక్కరి మూలంగా అంతా అవినీతిమయంగా మారిందని పలువురు చర్చించుకుంటున్నారు. ఇంతింతై..వటుడింతై అన్నట్లుగా కాళేశ్వర-ముక్తీశ్వర ఆలయంలో విధులు నిర్వర్తిస్తున్న ఓ కీలకమైన ఉద్యోగి వాలకం అన్నట్లుగా కాళేశ్వర గ్రామ ప్రజలు, సోషల్ మీడియా వేదికగా ఆరోపించడం గమనార్హం. దేవస్థానానికి సంబంధించిన ప్రతి పనిలో తన ప్రమేయం ఖచ్చితంగా ఉండాలనే హుకుం జారీ చేస్తున్నట్లు సమాచారం. అతగాడి వక్రబుద్ధి ఆది నుండి వివాదస్పదుడే. ఎన్ని మెమోలు జారీ చేసిన కాళేశ్వరం గ్రహణం మాత్రం తనను వీడకుండా చూసుకుంటూ ముందుకు సాగుతుండడం తన స్టైల్. ఏదైనా సమస్య వాటిల్లితే దానిని ఇట్టే పరిష్కరించుకోగలిగిన సమర్థుడట. ఇటీవల కాళేశ్వర-ముక్తీశ్వర స్వామి వారి ఆలయానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియలో ఆయన ప్రధాన కీ రోల్‌గా వ్యవహరించాడు అని కోడైకూస్తోంది. తను పెట్టాలనుకున్న వాటికి మాత్రమే టెండర్లు, ఇంకొక వాటికి మాత్రం టెండర్లు ఉండవట. అవి బహిరంగంగా ఉండకుండా తన కనుసన్నల్లో నయానో బయానో అమ్యామ్యాలు ముట్టజెప్పించుకునే పద్ధతిలో వ్యవహరిస్తున్నాడని తెలుస్తోంది. ఇటీవల నియామకమైన అర్చక పోస్టుల్లో సైతం సీనీయర్ అర్చకునికి అన్యాయం జరిగినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అట్టి పోస్టుల్లో కూడా లక్షల రూపాయలు డిమాండ్ చేశారని సమాచారం. ఓ

ఔట్ సోర్సింగ్ పోస్టులో కూడా తాను ఓ పాత్రికేయునితో కలిసి వ్యవహారం నడిపించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇట్టి విషయంలో మంత్రి శ్రీధర్‌బాబు దాకా తీసుకెళ్లి తనకు పదోన్నతి కల్పించే విధంగా చూడాలని సదరు పాత్రికేయుడు అడగడం కొసమెరుపు. కానీ మంత్రి అట్టి విషయంలో ఆగ్రహం వ్యక్తం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. సదరు ఉద్యోగి మాత్రం పాత్రికేయునికి అన్ని ముట్టజెప్పుతూ అండగా ఉండాలని కోరుతున్నాడని పలువురు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా కింది స్థాయి సిబ్బందిని తన స్వంత పనులకు కూడా వాడుకోవడం జరుగుతుందని పలువురు తెలుపుతున్నారు. ఇట్టి విషయలో గతంలో తనపై మీడియాలో అనేక కథనాలు వచ్చిన సందర్భాలు కూడా లేకపోలేదు. మీదికి మాత్రం ప్రేమగా వ్యవహరిస్తూ లోపల భింకం ప్రదర్శిస్తూ తాను చెప్పిందే నడవాలనే ధోరణీతో ఉండడం తన నైజం. ఇప్పటికే ఆలయ పురోహితులు కూడా కొంతమంది తన వ్యవహారం పట్ల అసహించకుంటున్నారని చర్చ జరుగుతుంది. తన లీలలు, వ్యవహారం కండ్ల వెంట చూసిన కొంతమంది అతగాడి వాలకం పట్ల తీవ్ర అసహ్యం వ్యవహరించుకోవడం జరుగుతుందని తెలుస్తోంది. ఇప్పటికైనా సదరు ఉద్యోగి పట్ల దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేక నిఘా ఏర్పరచి పూర్తిస్థాయి వివరాలను సేకరించి శాఖపరంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.






# చెత్త తరలింపు వాహనాల సమాచారం ఐసిసిసికి అనుసంధానం చేయాలి

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### ఐసిసిసి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్

**వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త :** చెత్త తరలింపు వాహనాల సమాచారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి)కి అనుసంధానం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయంలో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్వహణ తీరును అధికారులు సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సానిటేషన్ కు సంబంధించిన వాహనాలైన స్వచ్ఛ ఆటోలు చిత్త తరలింపు ట్రాక్టర్లు జెసిబిలు టిప్పర్లు అనుసంధానం చేయాలని ఇట్టి వాహనాలు పనిచేస్తు న్నాయా? వాహనాలు ఆగితే ఎందుచేత ఆగాయి? అని ఐ సి సి సి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ద్వితీయ ట్రాన్స్ఫర్ స్టేషన్ లలోని పార్కింగ్ ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సానిటరీ ఇన్స్పెక్టర్ల వారిగా కేటాయించిన వాహనాలకు ప్రత్యేక గుర్తింపు నంబర్ లను కేటాయించడం జరిగిందని అట్టి లింక్‌ను సొల్యూషన్ వారికి అందజేసిన తర్వాత ఆప్ ద్వారా వాహన దారులు డౌన్లోడ్ చేసుకొవాలని తర్వాత ఎవరి లింక్ వారికి అందజేసిన అనంతరం సానిటరీ ఇన్స్పెక్టర్ల వారిగా ఎక్సెల్ షీట్ తయారుచేసి రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని 24/7 డ్యూటీలో అందుబాటులో ఉండాలని అలారం సిస్టమ్ పని చేయాలని డంప్ యార్డ్‌లో ట్రాన్స్ఫర్ స్టేషన్‌లు పనిచేయడం లేదని వాటికి వెంటనే మరమ్మతులు పూర్తి చేయించి ఐసిసిసికి అనుసంధానించి పని చేసేలా చూడాలని డిసెంట్రలైజ్డ్ కలెక్షన్ సిస్టంను ఏర్పాటు చేయాలని డిసెంట్రలైజ్డ్ ట్రాన్స్ పోర్ట్ కేంద్రాలను విలీన గ్రామాల్లో ఏర్పాటు చేయాలని కాంపాక్టర్ లను పునరుద్ధరించి 3 వాట్స్ సామర్థం తో ఒక్కో కాంపాక్టర్ ను ఏర్పాటు చేయడం వల్ల ట్రాన్స్ ఫర్ స్టేషన్‌లపైన భారం తగ్గుతుందని ప్రతి డివిజన్ లో ఇద్దరు కంటే ఎక్కువ జవాన్‌లు ఉన్న ప్రాంతాల్లో వారిని గుర్తించి ఐట్రావెల్ వారు నిర్వహించే సర్వేలో వారిని వినియోగించుకోవాలని ఇంకా అదనంగా ఉన్న జవాన్‌లను టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్లాస్టిక్ ఎన్ఫోర్స్మెంట్ లలో వినియోగించే విధం గా చూడాలని సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఐ టి మేనేజర్ రమేష్ ఐసిసిసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రిని కలసిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు

**భూపాలపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త**

న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ను మంగళవారం కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, గండ్ర సత్యనారాయణ రావు,నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య గార్లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కు ఆమోదం తెలిపినందుకు వారు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# ముర్రుపాల ప్రాముఖ్యత పట్ల అవగాహన కలిగి ఉండాలి

**-అంగన్‌వాడీ సూప్‌వైజర్ వీణ**

**-గంగారం-4 అంగన్‌వాడీలో**

**ఘనంగా తల్లిపాల వారోత్సవాలు**

*కాటారం, ఆగష్టు 5, ప్రభాతవార్త*

ముర్రుపాల ప్రాముఖ్యత పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వీణ అన్నారు. మంగళవారం గంగారం-4 అంగన్‌వాడీ కేంద్రంలో మహాదేవపూర్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి ఆదేశాల మేరకు ప్రపంచ తల్లిపాల వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్‌వైజర్ వీణ హాజరై మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి, ముర్రుపాల ప్రాముఖ్యత గురించి తల్లుకు వివరించారు. బిడ్డ పుట్టగానే ముర్రుపాటు తాగించాలని, ముర్రుపాలలో వ్యాధి



నిరోధక శక్తి ఉంటుందని, అది బడ్డకు భవిష్యత్తులో రోగాల భారిన పడకుండా కాపాడుతుందన్నారు. 6నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. వేరే ఇతర పానీయాలు తాగించకూడదని వివరించారు. సమావేశంలో 6నెలలు నిండిన పాపకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ పి.సునీత, ఆయా కె.పద్మ, గర్భిణీలు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.






## విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

*చెన్నారావుపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త*




పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని వైద్యాధికారిని సరోజ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కిషోర రక్ష కార్యక్రమంలో భాగంగా స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో విద్యార్థులకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ రకాల పరీక్షలు నిర్వహించి వాటిని ఆరోగ్య కార్డులలో నమోదు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటేనే చదువుల్లో రాణిస్తారన్నారు. ప్రతి ఒక్కరికి ఆరోగ్య కార్డు దిక్సూచిగా ఉంటుందన్నారు. అలాగే విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటూ పరిశుభ్రతను పాటించాలన్నారు. సీహెచ్‌వో భద్రయ్య, ఇతర వైద్యులు వినోద్‌కుమార్, సహజ, సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కస్తూరిబా గురుకులంలో ముగిసిన వైద్య పరీక్షలు

*నెక్కొండ, ఆగస్టు 5, ప్రభాతవార్త*



మండలంలోని పెద్దకొర్పోల్ కస్తూర్బా గాంధీ బాలికల గురుకులంలో ప్రత్యేక వైద్య పరీక్షలు మంగళవారం ముగిశాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కిషోర రక్ష ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా అలంకాని పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రెండు రోజులపాటు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు వైద్యాధికారి డాక్టర్ అఖిల్ 120 మంది బాలికలకు పరీక్షి ంచి వారందరికీ రక్తహీనత బ్లడ్ గ్రూపు వంటి పరీక్షలు నిర్వహించారు అలాగే అవసరమైన వారందరికీ మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ బాలికల్లో ఎక్కువమంది రక్తహీన లోపం ఉన్నట్లు గుర్తించడం జరిగింది అన్నారు అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ బాల్యం నుండే ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు ఎదుగుదల లోపిస్తే ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు ముఖ్యంగా బాలికలు పౌష్టికాహారం తీసుకుంటూ శుభ్రత పాటించాలన్నారు అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను వినియోగించుకోవాలన్నారు ఇలానే వైద్య పరీక్షలు మూడు నెలలు ఒకసారి ఇలానే చేపడుతామన్నారు. ప్రిన్సిపల్ రజిత, వైద్య సిబ్బంది రెడ్డి, ప్రవళిక, కరుణ, జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘం హైదరాబాద్ ఇంచార్జిగా బీరెల్లి రజిని కుమార్ నేత

*కాటారం, ఆగష్టు 5, ప్రభాతవార్త*



తెలంగాణ నేతకాని మహార్ విద్యార్థి సంఘం హైదరాబాద్ ఇన్చార్జిగా కాటారం వాసి బీరెల్లి రజిని కుమార్ నేత నియామకమ య్యారు. హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరిగిన తెలంగాణ రాష్ట్ర నేతకాని మహార్ విద్యార్థి సంఘం అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థి సంఘం భవిష్యత్తు కార్య చరణ గురించి మాట్లాడడం జరిగింది. అదేవిధంగా బీరెల్లి రజిని కుమార్ నేత కాటారం మండలం చిదినపల్లి గ్రామ పంచాయతీకి చెందిన రజనీ కుమార్ బీరెల్లికి హైదరాబాద్ నేతకాని మహార్ విద్యార్థి సంఘం ఇంచార్జి ఇవ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నేతకాని ఉస్మానియా ప్రొఫెసర్ జాడి ముసలయ్య, అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత, జాడి మదనయ్య, రిటైర్డ్ ఈఈ, అడ్వకేట్ రాజేష్, అధికార ప్రతినిధి రామటంకి శివ కార్తీక్, వినోద్, భాను ప్రసాద్, రామకృష్ణ, సాయి, నేతకాని రాష్ట్ర నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతనంగా హైదరాబాద్ ఇంచార్జ్‌గా ఎన్నికైన రజని కుమార్ అధ్యక్షులు ప్రసాద్‌కి ప్రొఫెసర్ ముసలయ్యకి, ముడిమడదుల శంకర్‌కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మహాదేవపూర్‌లో ఆధార్ సెంటర్ తక్షణమే ఏర్పాటు చేయాలి

**-ఆధార్ సెంటర్ లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్**

*మహదేవపూర్, ఆగష్టు 5, ప్రభాతవార్త*



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మహదేవపూర్ మండలకేంద్రంలో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజు మాట్లాడుతూ..మహాదేవపూర్ మండలకేంద్రంలో ఉన్నటువంటి ఆధార్ సెంటర్‌ను తీసివేయడం ద్వారా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి విద్యార్థులకు అనేకమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరీ ముఖ్యంగా విద్యార్థులు అప్లై చేసుకునే కులము, ఆదాయం, నివాసం చేసుకోవడానికి ఆధార్ కార్డులో పేర్లు మిస్టేక్ ఉన్న విద్యార్థులు ఆధార్ కార్డు చేంజ్ చేసుకోవడానికి మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మహదేవపూర్, పలిమెల మండలాలకు సంబంధించిన విద్యార్థులు గాని, ప్రజలు గాని ఆధార్ అప్డేట్ కోసం జిల్లా కేంద్రానికి వెళ్లవలసి వస్తుంది. ఆ సమయంలో వారు వెళ్ళినప్పటికీ కూడా అక్కడ కొంతవరకు పని కాకపోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తక్షణమే ఈ సమస్యలన్నింటిని దృష్టిలో ఉంచుకొని మండలకేంద్రంలో ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన కాటారం విద్యార్థులు

*కాటారం, ఆగష్టు 5, ప్రభాతవార్త*

జూలై 29న జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో జరిగినటువంటి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించినటువంటి జావాలిన్ విభాగ, పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాటారం విద్యార్థినీలు మాటూరి కావ్య 14 సంవత్సరాల విభాగంలో, సోయం వైష్ణవి 12 సంవత్సరాల విభాగంలో జావెలింగ్ త్రో ఈవెంట్లలలో జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయికి ఎంపికైనారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు గుర్సింగ విజయలక్షి ్మ తెలిపారు. వీరు జనగామ జిల్లాలో 7న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ శుభ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య, పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు ఎంపికైనటువంటి విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయురాలిని అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, రజిత, సతీష్, సుజాత, కవిత, రాజు నాయక్, ఇర్ఫాన్, సద్గుణ మేడ విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉప్పరపల్లిలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలు

*చెన్నారావుపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త*



మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మంగళవారం అంతర్జాతీయ తల్లిపాల వారోత్స వాలు నిర్వహించారు. ఈ వేడుకను పురస్కరించుకొని స్థానిక అంగన్‌వాడి కేంద్రాల్లో ఇందుకు సంబంధించిన ప్రదర్శన చేపట్టారు. తల్లిపాల యొక్క ప్రాధాన్యతను వివరించారు. పుట్టిన శిశువు ఆరోగ్యంగా ఉండాలన్న ఎదుగుదలకు, రోగ నిరోధక శక్తి పెరగడానికి తల్లిపాలు దోహదపడుతాయన్నారు. కావున ప్రతి తల్లి వీటిపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు విజయలక్ష్మి, ఊడ్గుల రజిత, పాఠశాల ఉపాధ్యాయులు వేద ప్రకాష్ ఆయాలు నీలమ్మ, కట్టమ్మ, శారద తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌కు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

*చెన్నారావుపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త*

మండలంలోని అమీనాబాద్ తండా మాజీ సర్పంచ్ జాటోతు స్వామిని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. మాజీ సర్పంచ్ తండ్రి జాటోతు మాను మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సిద్దెన రమేష్ అక్కడికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, మార్కెట్ కమిటి డైరెక్టర్ చీర అశోక్, భూక్య భద్రు, ఊరుగొండ లింగస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు రవికుమార్, మురహరి శంకర్; జాటోతు రఘు, దారావత్ రాములు, దామోదర్‌రెడ్డి, రమేష్, రవీందర్‌రెడ్డి, సక్రు, దిలీప్; రంజిత్, రఘు తదితరులు పాల్గొన్నారు.






# విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

**-వసతి గృహంలో వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి..**

**-మండల పంచాయతీ అధికారి పిల్లి వీరస్వామి**

**-గిరిజన బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంపీఓ**

*కాటారం, ఆగష్టు 5, ప్రభాతవార్త*

విద్యార్థులకు నాణ్యయమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని మండల పంచాయతీ అధికారి పిల్లీ వీరస్వామి అన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర వసతి గృహన్ని తనిఖీ చేశారు. వసతి గృహంలోని బాత్రూమ్, టాయిలెట్స్‌తో పాటు విద్యార్థులు శుభ్రం చేసుకునే పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, తద్వారా విద్యార్థులు అంటువ్యాధుల భారినపడే అవకాశం ఉందని, కావున పరిశుభ్రత పాటించాలని



సూచించారు. అదేవిధంగా హాస్టల్‌లో నిల్వ చేసిన ఆహార ధాన్యాలు, కూరగాయాలతో పాటు ఇతరత్రా సామాగ్రిని పరిశీలించారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వండిన ఆహార పదార్థలపై మూతలు తీయకుండా వెంటనే మూతలు పెట్టాలని, విద్యార్థులకు వేడి వేడి ఆహారాన్ని అందించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో గిరిజన గురుకుల బాలుర ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్, వైస్ ప్రిన్సిపాల్ మాధవి,కాటారం పంచాయతీ కార్యదర్శి షఫీర్ ఖాన్, హస్టల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఘనంగా యూత్ కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు

*కాటారం, ఆగష్టు 5, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కదారి విక్రమ్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య దంపతులు పాల్గొని విక్రమ్‌తో కేక్ కట్ చేపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఛైర్‌ఫర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్య మాట్లాడుతూ..కదారి విక్రమ్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేండ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, ఓంసింగ్ నాయక్, గంట దేవదాస్, భూపెల్లి రాజు, బీరెల్లి మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీకి బయలు దేరిన నాయకులు

*కాటారం, ఆగష్టు 5, ప్రభాతవార్త*




హలో బీసీ ఛలో ఢిల్లీకి బయలుదేరారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ల సాధనకై కాంగ్రెస్ నాయకులు మంగళవారం బయలు దేరినట్లు తెలిపారు. ఢిల్లీకి బయలు దేరిన వారిలో కొట్టె శ్రీశైలం, అంగజాల అశోక్ కుమార్, కొట్టె ప్రభాకర్, ఇస్లావత్ దేవన్, బడితెల రాజయ్య, జంగిడి శ్రీనివాస్, రాజమల్లు, అట్టెం రమేష్ ఉన్నారు.

## ముల్కలా శోభ ఆధ్వర్యంలో ఘన సన్మానం

*కాళేశ్వరం, ఆగష్టు 5, ప్రభాతవార్త*



ఇటీవలే తెలంగాణ రాష్ట్ర ఈజీఎస్ డైరెక్టర్‌గా ఎన్నికైన దండు రమేష్‌ను, జయ శంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ కోట రాజబాబును, కాటారం మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ పంతకాని తిరుమల-సమ్మయ్యలను కన్నెపల్లి(మెట్‌పల్లి) మాజీ సర్పంచ్ ముల్కల శోభ మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి గొప్ప పదవులు దక్కడం శుభపరిమాణం అని అన్నారు. వీరి పదవులకు కృషి చేసిన బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, యంగ్ అండ్ డైనమిక్ నాయకులు, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, శ్రీపాద ట్రస్ట్ ఛైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు, సీనియర్ నాయకులు సంజీవరెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు ముల్కల మనోజ్, పిట్టల గణపతి, కత్తెరసాల తదితరులు పాల్గొన్నారు.

# లింగ వివక్ష చూపొద్దు..లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

**-మహిళా సాధికారత జిల్లా కో-ఆర్డినేటర్ అనూష**

**-బాల్య వివాహాల పట్ల విద్యార్థులకు అవగాహన**

*కాటారం, ఆగష్టు 5, ప్రభాతవార్త*

లింగ వివక్ష చూపవద్దని, లింగ నిర్ధారణ అనేది చట్టరీత్యా నేరమన్నారు. మంగళవారం కాటారం మండలకేంద్రంలోని ఆశా కార్యకర్తల సమావేశంను స్థానిక వైద్యాధికారిణీ డాక్టర్ ఎం.మౌనిక ఆధ్వర్యంలో మహిళా సాధికారత బేటి పడావో బేటి బచావో అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహిళా సాధికారత జిల్లా ఇంచార్జ్ డిస్టిక్ మిషన్ కో-ఆర్డినేటర్ అనూష హజరై మాట్లాడారు. మహిళలకు కేంద్ర ప్రభుత్వం బేటి బచావో బేటి పడావో పథకం ముఖ్యంగా



ఆడపిల్లల రక్షణ విద్యా కోసం ప్రారంభించారన, ఆడ, మగ సమానమేనని, బాల్య వివాహాలు నేరమని, లింగ వివక్షత చూపవద్దని, లింగ నిర్ధారణ చటటనం గూర్చి అవగాహన కల్పించారు. ఇద్దరు ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ఉపయోగించుకోవాలని, గర్భిణీలకు, బాలింతలకు పోషక ఆహారం ప్రాముఖ్యతను వివరించారు. అలాగే మహిళలు ఆపద సమయంలో ఉమెన్ హెల్ప్‌లైన్ 181, 18సంవత్సరాలలోపు పిల్లలు ఆపద సమయంలో ఛైల్డ్‌హెల్ప్ లైన్ 1098, వృద్ధులు 14567, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930ను ఉపయోగించుకోవాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా ఆశా కార్యకర్తలు ఆరోగ్య కార్యకర్తలు గ్రామాలలో ప్రతి శుక్రవారం, మంగళవారం విధిగా పర్యటించి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించి డ్రైడే ప్రాముఖ్యత గురించి తెలుపుతూ డ్రై డే పాటించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారిణీ డాక్టర్ మంతెన మౌనిక, డిహెచ్ఈడబ్ల్యూ జెండర్ స్పెషలిస్ట్ మమత, డాక్టర్ హారిక, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ సుమన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నిర్మల, ఆరోగ్య కార్యకర్తలు, మహిళా హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## ముర్రుపాలతో రోగనిరోధక శక్తి పెరుగుతుంది

**-మహదేవపూర్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి**

**-పెద్దంపేట అంగన్వాడీలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు**

*మహదేవపూర్, ఆగష్టు 5, ప్రభాతవార్త*



పుట్టన బిడ్డకు ముర్రుపాటు పట్టించడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందని మహదేవపూర్ సీడిపిఓ ఆర్.రాధిక రెడ్డి అన్నారు. మంగళవారం మహదేవపూర్ ప్రాజెక్టు పరిధిలోని సూరారం సెక్టార్ పరిధిలో గల పెద్దంపేట అంగన్‌వాడీలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ప్రాజెక్టు అధికారిణీ సీడిపిఓ రాధిక రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంను ఉద్దేశించి వారు మాట్లాడారు. బిడ్డకు పుట్టన వెంటనే ముర్రు పాలు పట్టించడం వలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి(ఇమ్యూనిటీ పవర్) పెరుగుతుందని అన్నారు. బిడ్డకు 6నెలల వరకు తల్లిపాలు పట్టుతు, బాలింతలు కూడా బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. బిడ్డకు తల్లిపాలు పట్టడం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని చెప్పారు. ఆరు నెలల తర్వాత బిడ్డకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారంను ఇస్తూ బిడ్డకు ప్రత్యేకమైన పాత్ర ఏర్పాటు చేసి బిడ్డకు ఎంత ఆహారాన్ని ఇవ్వాలి, క్వాంటిటీ, క్వాలిటీ సరిగా ఉందో లేదో చూసుకుంటూ బిడ్డకు తగినంత ఆహారం పెడుతూ బిడ్డ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయాలని వివరించారు. కార్యక్రమంలో పలిమెల సెక్టార్ సూపర్‌వైజర్ శివరాణి, అంగన్‌వాడీ టీచర్ సువర్ణ, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తల్లిపాలు పట్టడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు

**-అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.శివరాణీ**

**-పంకెన అంగన్‌వాడీలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు**

*పలిమెల, ఆగష్టు 5, ప్రభాతవార్త*

తల్లిపాలు పట్టడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చని అంగన్‌వాడీ సూపర్ వైజర్ కె.శివరాణి అన్నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సూపర్‌వైజర్ శివరాణి మాట్లాడుతూ..బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని సూచించారు. కావున శిశువు జన్మిచిన పిమ్మటనే ముర్రుపాటు పట్టించాలని అన్నారు. ఆరె నెలల వరకు తల్లిపాటు పడుతూ బాలింతలు కూడా బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. దీంతో తల్లి, బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ఆరు నెలల తర్వాత బిడ్డకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారంను ఇస్తూ బిడ్డకు ప్రత్యేకమైన పాత్ర ఏర్పాటు చేసి ఆహారాన్ని అందించాలన్నారు. దీంతో బిడ్డ సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కె.శివరాణి, అంగన్‌వాడీ టీచర్ నిర్మల, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## విద్యారంగాన్ని, వైద్య రంగాన్ని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలి

*ఆగష్టు 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:విద్యారంగాన్ని, వైద్య రంగాన్నీ ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని ఏఐఎస్ఎఫ్ఎస్ రాష్ట్ర ప్రధాన. కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏ ఐ ఎఫ్ డి వై రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారుఈనెల 12వ తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో జరిగే రాష్ట్ర సదస్సు ను జయప్రదం చేయాలని హన్మకొండ అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏ ఐ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏ ఐ ఎఫ్ డి వై రాష్ట్ర అధ్యక్షులు కర్ర రాజిరెడ్డి మాట్లాడుతూ నర్సంపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రైతాంగ సాయుధపోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ సందర్భంగా ఈనెల 12వ తేదీన హనుమకొండ ప్రెస్ క్లబ్ లో విద్యార్థి సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరుగుతుంది........విద్య వైద్యం ప్రభుత్వ రంగంలో ఉండాలని ప్రైవేటు రంగంలో ఉండకూడదని రాజ్యాంగం కల్పించిన విద్యా వైద్యం హక్కులను ప్రభుత్వాలు పేద చెవిన పెడుతున్నాయని వారు అన్నారు. ప్రభుత్వాలు నేటికీ కూడా కార్పొరేట్ విద్యా వైద్యమును ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య వైద్య రంగాలపై సవతి తల్లి ప్రేమ చూపుతున్నారు అని వారు అన్నారు. చివరికి మంత్రులు ముఖ్యమంత్రులే ఈ కార్పొరేట్ విద్య, వైద్య కళాశాలలకు ప్రారంభం చేస్తున్నారు అంటే ఏ మేరకు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను గౌరవించడం జరుగుతుందని నేటి విద్యార్థి యువత ఆలోచించాలని వారు విద్యార్థి యువజన లోకానికి పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పేద ప్రజలకు విద్య వైద్యం ఉచితంగా ఇచ్చేది లేదు. విద్య వైద్యం అందరికీ అందని ద్రాక్ష లాగా మిగులుతుంది ఈ పరిస్థితిలో విద్య వైద్యంతో పాటు సకల వర్గాల హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని యువజన విద్యార్థి సంఘాలను వారు కోరారు

## తండా బాట కార్యక్రమంలో భాగంగా గడప గడపకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్

*రాయపర్తి ప్రభాతవార్త ఆగష్టు 5*

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బిల్ నాయక్ తండ గ్రామంలో,ఇటీవల విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లన మైలారం సబ్ స్టేషన్ లో ఒంటి పై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య కు పాల్పడిన రమేష్ ను ఈ రోజు వారి ఇంటికి వెళ్లి పరామర్శించి, శీశీశీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం చేసిన,శీశీశీ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి , మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ ముఖ్య నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, గారే నర్సయ్య, ఐత రామ్ చందర్ , ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఐరెడ్డి వెంకట్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, లేతకుల మహేందర్ రెడ్డి,



కోల సంపత్, మండల పార్టీ నాయకులు బొడ్డు రంగయ్య, కుందూరు యాదగిరి రెడ్డి, సదా శ్రీనివాస్, పాము మనోహర్, పోలేపక బిక్షపతి, గబ్బేట యాకయ్య, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, ముద్ర బోయిన సుధాకర్ చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, ఉబ్బని సింహాద్రి, ఐత కుమార్, గౌని అఖిల్, ఐత రవి, పెద్దగోని జీవన్, చందు లక్ష్మన్, ఐత జంపి, పిరని వెంకన్న, పిరని రాజు, గారే నరేష్, గుండె రాకేష్, పిల్లి రమాకాంత్,స్థానిక నాయకులు అయిన మాజీ సర్పంచ్ హనుమా నాయక్ పార్టీ ముఖ్య నాయకులు రమేష్, భారీ ఎత్తున కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

## స్క్రాప్ షాపులో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉండాలి

### హన్మకొండ సిఐ మచ్చ శివకుమార్

*ఆగష్టు 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:మంగళవారం హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న స్క్రాప్ షాపుల యజమానులను పోలీస్ స్టేషన్కు పిలిపించి వారికి గుర్తుతెలియని వ్యక్తులు షాపుకు వచ్చి దొంగిలించిన వస్తువులను అమ్మడానికి ప్రయత్నిస్తే ఆ వస్తువులను కొనవద్దని హెచ్చరిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూ, తమ స్క్రాప్ షాపుల్లో ఎవరైనా అనుమానితులు వెహికిల్స్,గాని, ఐరన్ గాని, ఎలక్ట్రానిక్ వస్తువులు గాని తీసుకువచ్చి అమ్మడానికి ప్రయత్నిస్తున్నప్పుడు వెంటనే గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు, అంతేకాకుండా గుర్తింపు



లేకుండా వస్తువులు కొనడం తీసుకోవడం వంటివి చేయకూడదని, సరిగా రిజిస్టర్ నిర్వహించాలని హెచ్చరించారు. నిబంధనలు పాటించని షాపులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్క్రాప్ షాప్ లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఉండాలని చెప్పారు. ప్రజలు కూడా అనుమానాస్పదంగా కనిపించే స్క్రాప్ షాపుల గురించి పోలీసులకు సమాచారం అందించాలని హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ కోరారు.

## చలో ఢిల్లీ కాంగ్రెస్ పోరుబాట కు వెళ్లిన నాయకులు

*బీబీనగర్, ఆగష్టు 5 ప్రభాతవార్త*

:తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో చేపట్టిన పోరుబాటలో పాల్గొనేందుకు బీబీనగర్ మండలానికి చెందిన పలువురు నాయకులు ఢిల్లీ ఎయిర్ పోర్ట్ లో మంగళవారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నారాయణపేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి లతో కలిశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్, మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, పంజాల వెంకటేష్ గౌడ్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి, దండెం ప్రభాకర్, బద్దం వాసుదేవ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సంతు గౌడ్ తదితరులు ఉన్నారు.

## బిజెపి బైక్ ర్యాలీ,కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలి

*భువనగిరి రూరల్ ఆగష్టు 5 ప్రభాతవార్త :*

భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం అధ్యక్షతన బిజెపి కార్యాలయంలోమంగళవారం పట్టణ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 7న తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు యాదాద్రి భువనగిరికి వస్తున్న సందర్భంగా పట్టణ కేంద్రంలోని రైల్వే స్టేషన్ వద్ద ఘనంగా స్వాగతం పలుకుతూ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంఎన్ఆర్ గార్డెన్ లో జిల్లా ముఖ్య కార్యకర్తలకు స్థానిక సంస్థలబ్బా అధ్యక్షులు కట్టమోజు ఉపాకిరణ్, రత్నపురం శ్రీశైలం, మంగు నరసింహారావు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూ,బెల్ట్ ఉచితంగా పంపిణీ

*ఆత్మకూరు(ఎం), ఆగష్టు 5 ప్రభాతవార్త:*

ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందిస్తున్నామని ఎంఈఓ మహదేవ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని పల్లెర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం పల్లెర్ల గ్రామానికి చెందిన నాయిని ధర్మపాల్ రెడ్డి సహకారంతో విద్యార్థులకు 30 వేల రూపాయల విలువగల షూ, టై, బెల్ట్లను ఎంఈఓ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య, ఉపాధ్యాయులు మోహన్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## యువ చైతన్య అధ్యక్షునిగా :నరేష్

*బొమ్మలరామారం ఆగష్టు 5 ప్రభాతవార్త:*

బొమ్మలరామారం మండల కేంద్రంలోని యువ చైతన్య నూతన అధ్యక్షునిగా రెండవసారి ఏకగ్రీవంగా జూపల్లి నరేష్ యూత్ సభ్యులు ఏకగ్రీవంగా సోమవారం ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు జూపల్లి నరేష్ మాట్లాడుతూ గ్రామంలో తమ యూత్ తరపున సేవా కార్యక్రమాలు చేస్తామని వినాయక ఉత్సవాలు కాకుండా గ్రామంలో జరిగే ప్రతి పండుగకు తమ యూత్ సభ్యులు వాలంటీర్ గా పని చేస్తారని గ్రామ అభివృద్ధిలో పాలుపంచుకుంటారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో అందె మహేష్. మేకల సత్యనారాయణ. బేతాళ విక్రాంత్. కర్ణ కంటి సాయి. భైరబోయిన శ్రీశైలం యాదవ్.శాగంటి వెంకటేష్ ముదిరాజ్. కుక్కదువ వందు.జూపల్లి భాస్కర్..

## కాళేశ్వరం తెలంగాణ జీవధార, ప్రాణధాకాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రపూరిత వైఖరి

*ఆగష్టు 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ చీ*

:కాళేశ్వర కమిషన్పై రిపోర్ట్, ముఖ్యమంత్రి, మంత్రుల అసత్య ప్రకటనలపై మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు హైదరాబాద్ తెలంగాణ భవన్లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేయగా, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నందు లైవ్ టెలికాస్ట్ చేయగా స్థానిక నేతలు వీక్షించారు.అనంతరం ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమమే నీళ్ల నిధులు నియామకాలు ఎజెండాగా సాగింది, 60 ఏండ్ల స్వరాష్ట్ర కలను 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారు. సాధించిన తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మల్చేందుకు కాళేశ్వరం సహ అనే సాగునీటి భారీ ప్రాజెక్టులను తెలంగాణ ప్రభుత్వం, కేసీఆర్ వారి హయాంలో నిర్మించడం జరిగింది.దేశంలోనే అత్యంత వేగంగా కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తైంది. తెలంగాణ సాగు, తాగు నీరు అవసరాలను తీర్చింది, జలయజ్ఞం పేరిట ధనయజ్ఞంగా సాగునీటి ప్రాజెక్టులను మార్చిన అనుభవం ఉన్న కాంగ్రెస్ కాళేశ్వర ప్రాజెక్టును సైతం అవినీతి మరకలు అంటించాలని చూస్తోంది, కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి జరిగిందని కాంగ్రెస్ ప్రచారం ముమ్మాటికీ అబద్ధపు, అసత్యపు ప్రచారం మాత్రమేమేవలం మూడు పిల్లర్లు మాత్రమే కుంగాయి... ప్రాజెక్ట్ మొత్తాన్ని బద్నాం చేసే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోంది, ఈ కాంగ్రెస్ అసత్య ప్రచారాన్ని తిప్పికొడుతాం, 420 హామీలు, 6 గ్యారెంటీలు అమలు చేసే ధైర్యం లేక కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది అని అన్నారు.

## ఆర్టీసీ బీసీ ఉద్యోగుల సంఘం హనుమకొండ డిపో అధ్యక్ష కార్యదర్శులుగా ఏ. రవీందర్, బి.ఎన్. చారి

*ఆగష్టు 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:హనుమకొండ డిపో బిసి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా అనంతుల రవీందర్, బిత్తోజుల నరసింహ చారి ఎన్నికైనట్లు రీజినల్ అధ్యక్ష కార్యదర్శులు గొలనుకొండ వేణు, మాదారపు సాంబయ్యలు ప్రకటనలో తెలియజేశారు. సోమవారం హనుమకొండ పబ్లిక్ గార్డెన్ లో జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివరాత్రి దుర్గయ్య, రీజనల్ చీఫ్ అడ్వైజర్ ఎం.ఎస్.రావు లు పాల్గొన్నారని రీజనల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య తెలియజేశారు. హనుమకొండ డిపో బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా అనంతుల రవీందర్, బి ఎన్ చారి లతో తోపాటు డిపో వర్కింగ్ ప్రెసిడెంట్ గా విమలాకర్, మైకెల్రాజు, వైస్ ప్రెసిడెంట్ గా రంగు శ్రీధర్, గ్యారేజ్ సెక్రెటరీగా గుడి కందుల సతీష్ ఎన్నికైనట్లు తెలియజేశారు. అనంతరం రీజినల్ కార్యదర్శి మాదారపు సాంబయ్య మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే 2021 పిఆర్సి, 2025 పిఆర్సి లను వెంటనే అమలు చేయాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, కార్మికులపై పెంచిన పని భారాన్ని తగ్గించాలని, యూనియన్లను అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రీజినల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు శ్రీనివాస్, పబ్లిసిటీ అండ్ మీడియా కార్యదర్శి పి. ఎస్. కుమార్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై యువతకు ఒకరోజు వర్క్ షాప్ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా పరిశ్రమ శాఖ జీఎం నవీన్ కుమార్ఆగష్టు 05, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ ;మేరా యువభారత్ ( నెహ్రూ యువ కేంద్ర) వరంగల్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలపై యువతకు ఒకరోజు వర్క్ షాప్ ను హనుమకొండ న్యూ బస్టాండ్ సమీపంలోని లక్ష్మీ పురంలో మేరా యువ భారత్ సమావేశపు హాలులో నిర్వహించడం జరిగింది. అతిథులచే వివేకానంద చిత్రపటానికి పూలమాలతో అలంకరించి, జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. స్టార్టప్ ఇండియా, పద్దెనిమిది రకాల వృత్తులు గల వారికి పీఎం విశ్వకర్మ పథకాల ద్వారా ఉపాధి పొందాలని పిలుపునిచ్చారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జన్ను మహేందర్ మాట్లాడుతూ కేవలం ప్రభుత్వ ఉద్యోగాల వైపే చూడకుండా, ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి తెలుసుకొని ఆసక్తి ఉన్న రంగంలో పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి యువత తయారు కావాలని చెప్పారు.

బ్యాంకింగ్స్ ద్వారా అందిస్తున్న సుకన్య సమృద్ధి యోజన , పీఎం జీవనజ్యోతి యోజన, పీఎం సురక్ష బీమా యోజన, ముద్ర లోన్స్, పీఎం ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్ వంటి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జనశిక్షణ సంస్థాన్ జిల్లా డైరెక్టర్ ఖాజా మసీయుద్దీన్ మాట్లాడుతూ టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాబ్రిక్ పెయింటింగ్, కంప్యూటర్స్ కోర్సులలో నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించుటకు దోహదం చేస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ పథకాల గురించి ప్రభుత్వ శాఖల వారిగా యువతకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ట్రైనీస్, జన శిక్షణ సంస్థల్లో శిక్షణ పొందుతున్న వివిధ కోర్సుల ట్రైనీస్, ప్రథమ్ ఎడ్యుకేషనల్ ఫౌండేషన్ లో శిక్షణ పొందుతున్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ సయ్యద్ ఈక్వతాబర్, రథం ఫౌండేషన్ ప్రతినిధి సంతోష్ కుమార్, మేరా యువభారత్ సూపరిండెంట్ భానోతు దేవిలాల్ లు పాల్గొన్నారు.

# రైతులు రీ సర్వేకు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం), ప్రభాత వార్త.** వెంకటాపురం మండలం రెవిన్యూ గ్రామం నూగురు(జి) పైలట్ ప్రాజెక్ట్ (రీసర్వే) కింద భూ సరిహద్దుల సమగ్ర సర్వేపై నిర్వహిస్తున్న సర్వేను మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా రీ సర్వే పై జరుగుతున్న సరిహద్దులు గుర్తింపు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయార్ రాజ నరసయ్య, సర్వేయర్ వీరస్వామి కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూగురు(జి)గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద (రీసర్వే)కు సంబంధించి తీసుకున్నామని తెలిపారు. సర్వే ఏజెన్సీ పహానీలో వివరాలు, పట్టదారుల వివరాలు ఎంజాయ్ మెంట్ సర్వే చేసి ఫీల్డ్ రిజిస్టర్, నక్షా రూపొందించినున్నారని తెలిపారు. సర్వే లో ఎటువంటి



పొరపాటు జరగకుండా, రీ సర్వే నిర్వహించాలని నిష్పక్ష పతంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులు రీ సర్వే కు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్ వెంకటాపురం తహసిల్దార్ వేణు గోపాల్, సర్వే ఏజెన్సీ, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఆశల పల్లకిలో, నార్లాపురం ఎత్తిపోతల పథకం

### ఎన్నికల్లో హామీ ఏమాయ్యే,,?!
### నిరూపయోగంగా మారిన నార్లాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్
### మంత్రి సీతక్క హామీతో పంట పండుతుందని ఆశపడ్డ రైతులు
### వందలాది ఎకరాలు నీరులేక సాగు లేదంటున్న రైతులు
### మంత్రి ఆదేశాలను విస్మరించిన అధికారులు.



**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 01 )** ఈ ఎత్తిపోతల పథకం పనిచేస్తదని పంటలకు సాగునీరు అందిస్తుందని రైతులు కళలుగన్నారు, ఆశలన్నీ నీరుగారి ఉత్తిదిగానే మిగిలాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కాలంగా రైతాంగం ఎదురురు చూసిన ఆశలు వట్టిగానే గాలిలో కలసిట్ల యిందంటున్నారు. ఎన్నికల హామీ ఏమాయే... పంటలు పండుతాయని ఆశపడ్డ రైతుల పొలాలు బీల్లుగ ఆయెను, ములుగు జిల్లా తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన సుమారు 300 మందికి పైగా రైతులు ఆవేదన.... నన్ను గెలిపించండి మీ సమస్యను తీర్చుతానని హామీ ఇచ్చిన మంత్రి సీతక్క మాటతో సంతోషం కలిగిందని రైతులు తెలిపారు. గెలిచిన తర్వాత సీతక్క ఆదేశాలను అనుసరించి ఇంజనీరింగ్ అధికారులు సర్వేలు నిర్వహించినప్పటికీ పనులు విస్మరించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ శివారులో జంపన్నవాగు ఒడ్డున నాబార్డ్ సంస్థ ఆర్థిక సహాయంతో ఐసిడిఎస్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 2001 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంజూరు చేసిన ఎత్తిపోతల పథకం నిరుపయోగంగా మారిందని రైతులు అంటున్నారు. దివంగత నేత మాజి సి ఎం వై ,ఎస్ పరిపాలనలో సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నాయని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఊరికి సమీపంలో జంపన్నవాగు ప్రవహిస్తున్నది. జీవనదిగా ఎల్లకాలం ప్రహిస్తుందని తెలిపారు. రైతులబాధలను విన్న వై ఎస్ జంపన్నవాగును లిఫ్టుద్వారా నీటిని పొలాలకు అందించుటకు రూ 90 లక్షలను మంజూరి చేశారు. అన్నిపనులు పూర్త యినప్పటికి ప్రారంభం కాలేదు, రైతులు సాగుచేసిన పంటలకు సాగూనీరులేక ఎండి పోతానయి. వందలాది ఎకరాలు సాగుకోల్పో తున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. ..రైతుల ఆశలు అడివాశలే !!!!!!!!!!కోటిన్నరతొ నిర్మించిన ఎత్తిపోతల పథకం ఉత్తిదిగానే మిగిలిందని అంటున్నారు. విద్యుత్ సరఫరా కోసం పెద్ద సబ్ టేషన్ నిర్మించి 10 హట్స్ ఫవర్ మోటర్లను పెట్టారు. ఇప్పటికి నిరుపయేగంగా మిగిలిపోయయి. రైతులకు ఉపయేగ పడటం లేదని అంటున్నారు. ఈ ఎత్తిపోతల పథకాన్ని పనిచేసె విదంగా చేయిస్తనని మంత్రి సీతక్క రైతులకు మాటిచ్చినట్లు రౌతులు అంటున్నారు. కాని అధికారులు మాత్రం ఆ హమిని విస్మరించారని ఆరోపనలు వస్తున్నాయి. ఈ ఎత్తిపోతల పథకం పనిచేస్తె నార్లాపురం రైతులకు చెందిన వందలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని అంటున్నారు. నార్లాపురం భూముల్లో రెండుపంటలు పండుతాయని, వ్యవసాభివృద్ధి చెందుతుందని రైతులు అంటున్నారు.

# రామప్ప హుండీ లెక్కింపు

### ఆదాయం రూ.5.58 లక్షలు

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీలను మంగళవారం ఉదయం 11గం.లకు పరిశీలకులు ఎన్ కవిత సమక్షంలో విప్పి లెక్కించగా నోట్లు రూ.5,09,460, నాణెములు రూ.49,046, మొత్తం రూ.5,58,506 సమకూరినట్లు కార్య నిర్వాహణాధి కారి బిళ్ళ శ్రీనివాస్ తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో భ్రమరాంభిక సేవా సమితి సభ్యులు సుమారు 25 మంది పాల్గొని లెక్కించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమశంకర్, సుధాకర్, రెవెన్యూ, పోలీసు, ఆలయ సిబ్బందీలు, భ్రమరాంభిక సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ పథకాలపై బిజెపి ఇంటింట ప్రచారం

### భారతీయ జనతా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమం

**ప్రభాతవార్త ఏటూరునాగారం ఆగస్టు 5:** మండల కేంద్రంలో మండల అధ్యక్షులు వినుకొల్లు చక్రవర్తి ఆధ్వర్యంలో మంగళవారం 50 ,47 వ బూతులలో ఇంటింటి ప్రచారంలో భాగంగా మండల ఇన్చార్జి ఎస్టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ ఆధ్వర్యంలో అభివృద్ధి పథకాలపై మాట్లాడుతూ బిజెపి పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు పథకాలను వివరిస్తూ కరపత్రాలు డోర్ స్టిక్కర్లు ఇంటింటికి అతికించి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడం జరుగుతుందన్నారు .రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు నిధులు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందనీ, ఉచిత రేషన్ బియ్యం , ఉజ్వల యోజనతో ఫ్రీ గ్యాస్ సిలిండర్లు, పంపిణీ ఉచిత మరుగుదొడ్ల నిర్మాణం , ప్రధానమంత్రి ముద్ర యోజన పథకం కింద ఆ ర్హత గలవారికి రుణాలు అందించడం ,ప్రతి గ్రామ పంచాయతీకి స్మశాన వాటికలు , పల్లె ప్రకృతి వనాలు , ప్రతి గ్రామానికి సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు, వీధిలైట్లు, ప్రతి గ్రామపంచాయతీకి పారిశుద్ధ ట్రాక్టర్లు , వాటర్ ట్యాంకరు , పీఎం కిసాన్ పథకం కింద హర్హత ప్రతి రైతుకు సంవత్సరానికి 6000 మూడు విడుదలలో నేరుగా ఖాతాలోకి జమ చేయడం, అన్ని కూడా కేంద్ర ప్రభుత్వ పథకాలేనని ఆయన ప్రజలకు ప్రచారంలో భాగంగా వివరించారు .ఈ కార్యక్రమంలో ఎస్టి మోచ జిల్లా అధ్యక్షులు గం డేపల్లి సత్యం, జిల్లా కౌన్సిల్ నెంబర్ గద్దల హరిబాబు మండల స్థానిక ఎన్నికల కన్వీనర్ గాడి చర్ల రాజశేఖర్ ,సీనియర్ నాయకులు ఎర్రల్ల ఎల్లయ్య మండల ప్రధాన కార్యదర్శిలు కందడి ఎలంధర్ రెడ్డి కర్ణ సంపత్ మండల ఉపాధ్యక్షులు యానాల చంద్రారెడ్డి దుర్గం దుర్గారావు జిల్లా మహిళామోర్చా ప్రధాన కార్యదర్శి ఈక మహాలక్ష్మి ,మహిళా మండల అధ్యక్షురాలు పలకగంగ , కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఎలుక పెల్లి శ్రీను ఓబీసీ మండల అధ్యక్షులు కందకట్ల రమేష్ మండల కార్యదర్శులు నరాల రవి ఎట్టి లక్ష్మయ్య మండల నాయకులు ఈర్స వడ్ల జగన్ మహిళ నాయకురాలు బాసాని సుగుణ కంకణాల నిర్మల బీజేవైఎం నాయకులు కాట వంశీ పాల్గొన్నారు



# ములుగు వార్త

## ట్రాక్టర్ బోల్తా... తప్పిన పెను ప్రమాదం..

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త,



వాహనదారుల నిరక్ష్యంతో ములుగు జిల్లాలో రోజు ఏదో ఒకచోట ప్రమాదం జరుగుతూనే ఉంది. పోలీసు శాఖ అధికార యంత్రాంగం, రవాణా శాఖ అధికార యంత్రాంగం వాహన ప్రమాదాలపై పలు వేదికలుగా ప్రజలకు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ, అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్న అధికారుల ఆదేశాలు పెడచెవిన పెట్టి ప్రమాదాల ముంగిట మోకరిల్లుతున్న వాహనదారులు అనేకం. ఇందుకు నీరసంగా నిలిచిన సంఘటన వెంకటాపురం మండలం పాలెం గ్రామం, పాలెం వాగు శివారులో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. వాగుకు అవతలి వైపున ఉన్న పొలాలలో వ్యవసాయ పనుల నిమిత్తం పొలంలో దుక్కి దున్నటానికి ఉదృతంగా ప్రవహిస్తున్న వాగు నుండి అవతల వైపు వెళుతున్న క్రమంలో వాగు ఉధృతికి ట్రాక్టర్ బోల్తా కొట్టింది. అదృష్టవశాత్తు ఈ క్రమంలో క్రమంలో ట్రాక్టర్ డ్రైవర్ ఇతర వ్యక్తి పెను ప్రమాదం నుండి బయటపడ్డారు. గతంలో కూడా 30 మంది కూలీలతో దాడుతున్న ట్రాక్టర్ కూడా ఈ వాగులో చిక్కుకుంది. తరచుగా ఈ వాగు దాటుతుంటే ప్రమాదాలు జరుగుతున్న ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం.

## తహసీల్దార్ కు రైతుల వినతిపత్రం అందజేత

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం భూ హక్కుల సమస్యపై రైతులు తహసీల్దార్ గిరిబాబు కి వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ.. గ్రామ నివాసులమైన మేము వెంకటాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 368, 134, 545 లో గత 40 సంవత్సరాలుగా పోడు చేసుకొని వ్యవసాయం చేసుకుంటున్నామని, కానీ ఇప్పటి వరకు భూ హక్కులు పట్టాదారు పాస్ పుస్తకములు జారీ కావడం లేదని, గతంలో ప్రభుత్వ అధికారుల దృష్టికి చాలా సార్లు తీసుకెళ్లడం జరిగిందని, కానీ ఎవరూ స్పందించలేదని, ఈ సర్వే నెంబర్ లో భూమిలో తాము సాగు చేసుకుంటుండగా తమపై అటవీ అధికారులు అక్రమంగా కేసులు పెట్టి తమను జైలుకు కూడా పంపించారని వాపోయారు. తాము ఎస్టీ, ఎస్సి, బిసి మరియు ఇతర వర్గాలకు చెందిన పేద రైతులమని, తమకు న్యాయం చేయాలని, తామంతా ఇదే భూమిని నమ్ముకుని జీవిస్తున్నామని వినతిపత్రంలో పేర్కొన్నారు. తమకు తమ భూమిపై హక్కులు కల్పించి పట్టా పాస్ పుస్తకాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నరేడ్ల వేణు, సాద సమ్మయ్య, లోకుల రవి, జనగాం రజిత, దాసరి సరోజన, సిద్ధం మొగిలి, సాద రాములు, జనగాం సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

మలుగు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జయప్రకాష్



**ప్రభాతవార్త, వెంకటాపూర్ (రామప్ప):** బ్యాంకుల పట్ల, ఆర్థిక విషయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ములుగు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ జయప్రకాష్ అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ హాజరై మాట్లాడుతూ.. బ్యాంక్ అకౌంట్ యొక్క ఉపయోగాలు సైబర్ క్రైమ్స్, సైబర్ క్రైమ్ 1930 నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, పొదుపు యొక్క ఉపయోగాలు, జనసురక్ష పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సోషల్ సెక్యూరిటీ స్కీమ్స్ పిఎంఎస్బివై, పిఎంజెజెబివై, పాలసీ ఉపయోగాలు, ఏటీఎం పట్ల అవగాహన, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర వాటి గురించి అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ వీటిపై దృష్టి పెట్టాలని, వారికి తగిన బ్రోచర్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ములుగు బ్రాంచ్ యూనియన్ బ్యాంక్ మేనేజర్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్స్ మహేష్, రమేష్, మాజీ గ్రామ సర్పంచ్ కుమారస్వామి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అత్యుత్తమ ప్రతిభ చాటిన వైద్యురాలు.

భావితరాలకు ఆదర్శంగా నిలిచిన మన్మితరెడ్డి



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** మండలంలోని పసర గ్రామంలో వంగేటి వెంకటేశ్వర్లు జ్యోతి దంపతుల మొదటి కుమార్తె మన్మితరెడ్డి వైద్య రంగంలో అత్యుత్తమఉత్తమ ప్రతిభ కనబరిచినారు. 2014 లో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన ఎంసెట్ ఎగ్జామ్ లో( 2200) ర్యాంకు సాధించి మొదటి ప్రయత్నంలోనే, ఎంబిబిఎస్ సీటు సాధించగా మెడిసిటీ మెడికల్ కాలేజీలో హైదరాబాదులో ఎంబీబీఎస్ పూర్తి చేసి (2020) నీట్ పీజీ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా (5500) ర్యాంక్ తో మొదటి ప్రయత్నంలోనే ఆంధ్రప్రదేశ్ లోని ప్రభుత్వ సిద్ధార్థ వైద్య కళాశాలలో ఎండి పల్మనాలజీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సీటు సంపాదించడం జరిగింది.(2024) సంవత్సరంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి దేశవ్యాప్తంగా జరిగిన నీట్ సూపర్ స్పెషాలిటీ ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా (4,800) ర్యాంకు సాధించి మొదటి ప్రయత్నంలోనే మహారాష్ట్రలోని డాక్టర్ ఉలాస్ పాటిల్ మెడికల్ కాలేజీలో సూపర్ స్పెషాలిటీ సీటు డిఎం కార్డియాలజీ లో మరియు అదే కాలేజీలో నే డాక్టర్ మన్మితారెడ్డి భర్త డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి యూరాలజిస్ట్ గా ప్రవేశం పొందినారు చిన్న వయసులోనే వైద్య విద్యలో సూపర్ స్పెషాలిటీ సీటును సాధించడం చాలా అరుదు. బాల్యం నుండి చదువులో ఉత్తమ ప్రతిభను కనబరుస్తూ గోవిందరావుపేట మండలంలోని చిన్న వయసులో వైద్య విద్య లో సూపర్ స్పెషాలిటీ సీట్ సాధించిన డాక్టర్ మన్మితరెడ్డిని పలువురు అభినందించినారు.



# పేద ప్రజల పెన్నిధి ప్రజా ప్రభుత్వం

**నార్కట్‌పల్లి ప్రభాతవార్త ఆగస్టు 5** పేదల ప్రజల పెన్నిధి ప్రజా ప్రపభుత్వం, అన్ని వర్గాల ప్రజల ఆశాజ్యోతి అని అన్నారు చెరువుగట్టు మాజి సర్పంచ్ నేతకాని కృష్ణ. సోమవారం గ్రామంలో మంజూరైన రేషన్ కార్డులను స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడారు. ప్రజా పాలనలో చెరువుగట్టు గ్రామంలో 40 కొత్త రేషన్ కార్డులు, 70 మందికి కుటుంబ సభ్యుల జత చేసిన కార్డులు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు దేవాలయ మాజీ ఛైర్మన్ పున్నపురాజు యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు వారాల రమేష్, పిఎసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు రేగట్టే నవీన్ రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి నన్నూరి రవీందర్ రెడ్డి, రేషన్ డీలర్ కొండేటి నాగలక్ష్మీవేణు, చీర లింగయ్య ,యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై సమీక్షా సమావేశం

ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటునకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు



**పభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు5:** మండలకేంద్రంలోజిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్‌రావు మంగళవారం ఏటూరునాగారం, పేరూరు వాజేడు కన్నాయి గూడెం రొయ్యూరు మంగపేట్ చుంచుపల్లి బ్రాహ్మణ పెల్లి చెందిన వైద్యాధికారులు, ల్యాబ్ టెక్నీషియయన్లకు మరియు సబ్ యూనిట్ ఆఫీసర్స్ కు వర్షాకాలంలో వచ్చే మలేరియా ,డెంగ్యూ ,చికెన్ గున్యా వ్యాధులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించి మాట్లాడుతూ, ఆగస్టు సెప్టెంబర్ మాసాలలో ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి , సమయపాలన పాటించి , రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బందినీ ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఎం. సి. హెచ్ టీమ్ డాక్టర్లు మరియు ఏపీడమిక్ టీం డాక్టర్లు లతో గ్రామాలలో , ఆశ్రమ , గిరిజన సంక్షేమ పాఠశాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడానికి పటిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకోవాలని, ఆ షెడ్యూల్ ప్రకారము ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని సూచించారు. 102 మరియు 108 వాహనాలు తరలించడానికి అందుబాటులో ఉండాలని వారినీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సమన్వయపర్చుకోవాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గాని సామాజిక ఆరోగ్య కేంద్రంలోగని ఏటూరు నాగారంలో ,వెంకటాపురం లో గాని జ్వరంతో వచ్చిన ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి రక్త పరీక్షలను చేసి నిర్ధారణ అయిన వ్యక్తి వివరాలను సంబంధిత ఆరోగ్య కేంద్రాలకు సమాచారాన్ని అందించి, రోజువారి రిపోర్టును జిల్లా కార్యాలయం కు పంపించాలని , ల్యాబ్ టెక్నీషియన్లను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కేసు నిర్ధారణమైన గ్రామాలలో దోమల నియంత్రణ కార్యక్రమాలైన నీటి నిల్వలను లలో ఉన్న లార్వాను తొలగించడం నీటినిలువలపై మూతలు పెట్టుకోవడం యాంటీ లార్వా స్ప్రే చేయడం మరియు ఫాగింగ్ లాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఆఫీసర్లకు డి ఎం అండ్ హెచ్ ఓ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కీటక జనత నియంత్రణ అధికారి డాక్టర్ చంద్రకాంత్ ,శిశు ఆరోగ్యము మరియు వ్యాధి నిరోధక టీకాల జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్, డాక్టర్ సుమలత డాక్టర్ యమునా డాక్టర్ అఖిల డాక్టర్ గౌతం డాక్టర్ వరప్రసాద్ ఏ ఎం ఓ దుర్గారావు సబ్ యూనిట్ ఆఫీసర్స్ మరియు ల్యాబ్ టెక్నీషియన్లు పాల్గొన్నారు.

# గీత కార్మికుల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 5:*



కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలంటూ ఆ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం భారీ బైక్ ర్యాలీని సంఘ అధ్యక్షులు తాళ్లపల్లి నరేందర్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించగా, స్థానిక రామాలయం నుండి ఐటీడీఏ వరకు గీత కార్మికులు ద్విచక్ర వాహనాలపై ర్యాలీ నిర్వహిస్తూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైకల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు గుండెబోయిన రవిగౌడ్ ,జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఎన్నికల ముందు కల్లు గీత కార్మికుల కు ఇచ్చిన హామీలు తక్షణమే అమలుచేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కల్లు గీత అమరుల యాదిలో హక్కుల కై పోరాడుదాం అనే నినాదం తోఆగస్టు 18 న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 జయంతి ని పురస్కరించుకొని ఈరోజుబైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. అనంతరంసొసైటీ అధ్యక్షులు తాళ్లపల్లి నరేందర్ గౌడ్ మాట్లాడుతు కల్లు గీత కార్మికుల సమస్య ల పరిష్కారం కొరకు కల్లు గీత అమరుల స్ఫూర్తితో పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఏజెన్సీ పేరుతో రద్దు చేసిన గీతసొసైటీ ల ను పునరుద్ధరణ చేయాలనీ. పెండింగ్ లో ఉన్నా టాడి కార్పొరేషన్ మరియు ఎక్స్ గ్రేషియాలు విడుదల చేయాలనీ మెడికల్ బోర్డు సర్టిఫికెట్ లు సులభతరం చేయాలనీ వృత్తి పింఛన్ సైట్ తక్షణమే ఓపెన్ చేయాలనీ ఏటూరునాగారం లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహం ఏర్పాటు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా కమిటీ సభ్యులు చిక్క అశోక్ గౌడ్ సంఘం మండల నాయకులు కునూరు అశోక్ గౌడ్. రేణుక ఎల్లమ్మ గుడి చైర్మన్ గడ్డం రాజ మొగిలి గౌడ్. ఏడుకొండలు. గడ్డం వినయ్ గౌడ్. గడ్డం బిక్షపతి గౌడ్. రాజశేఖర్ గౌడ్ సదానందం గౌడ్. తాటి లచ్చులు గౌడ్. కనకసేన గౌడ్. మధు గౌడ్ ప్రభాకర్ గౌడ్ తడుక శ్రీధర్ గౌడ్ తో పాటు 60 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.




# ప్రపంచ ఆదివాసి ఘనంగా నిర్వహించుకుందాం

తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం పిలుపు.



**ప్రభాతవార్త వాజేడు** ప్రపంచ ఆదివాసి ఘనంగా నిర్వహించుకుందాం తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం పిలుపునిచ్చారు. మంగళవారం వాజేడు మండలం కేంద్రంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం మండల అధ్యక్షులు పొడెం రాజేష్ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్ర రావు పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివాసి ప్రజలందరూ గ్రామ గ్రామాన ఆదివాసి పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని ఆయన అన్నారు ఆదివాసీల పూర్వీకుల పోరాట ఫలితంగానే ప్రపంచ దేశాలు ఆగస్టు 9 న 1982 జెనీవా దేశంలో మొదటి సమావేశం జరిగింది ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు కట్టుబాట్లు భాష జీవన వైవిధ్యం కలిగిన ఆదివాసీల కు గుర్తింపు కావాలని ప్రపంచ దేశాలు ఆదివాసి ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు ఐక్యరాజ్యసమితి ఆదివాసీలకు ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం గా అధికారికంగా 1994లో గుర్తించడం జరిగింది భారత రాజ్యాంగబద్ధంగా ఆదివాసులకు కల్పించిన హక్కులను చట్టాలను పటిష్టంగా అమలు పరుచు విధంగా ఆదివాసులు ఉద్యమించాలని అన్నారు ఈ సమావేశంలో మడకం గణేష్ తాటి లక్ష్మణ్ కోరం సందీప్ బిళ్ళం రోహిత్ గుర్రం సాయి ములకనూరు శ్రావణ్ చింతల శివ నాగరాజు యాలం నితిన్ పవన్ మాడ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘం మండల అద్యక్షునిగ శివానంద్

ఏకగ్రీవంగా ఎన్నుకున్న మండల పద్మశాలీలు,

హర్షం వ్యక్తం చేసిన ఆ సంఘం పెద్దలు,



**మేడారం ప్రభాతవార్త ఆగస్టు 04** పద్మశాలీల మండల సంఘం అద్యక్షునిగా రంగాపురం గ్రామానికి చెందిన శివానంద్ ను ఎన్నికున్నారు. మంగళవారం పద్మశాలీలు అందరు కలసి సంఘం నూతన అద్యక్షున్ని ఎన్నిక చేశారు. నూతన అద్యక్షుని పట్ల అందరు హర్షం వ్యక్తంచేశారు. శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం తాడ్వాయి మండలంఅధ్యక్షులు గా దాసరి శివానంద్ ఉపాధ్యక్షులుగా కుర్రిపోశాలు కందగట్ల సాంబయ్య ప్రధాన కార్యదర్శిగా న్యాతని రామ్మోహన్ సహా కార్యదర్శిగా చిదిరాల రవికుమార్ గడదాసు సత్యనారాయణ కోశాధికారిగా గోరంట్ల అశోక్ కార్యవర్గ సభ్యులు గా కుడికాలు సరస్వతి సాంబశివరావు గడ్డం శ్రీకాంత్ బుద్దారపు సమ్మయ్య ఇరస వడ్ల నాగ మల్లయ్య గౌరవ అధ్యక్షులుగా వంగరి సదానందం గడదాసు సారయ్య ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కళ్యాణపు వేణుగోపాలు తాడ్వాయి మండల మాజీ అధ్యక్షులు పల్నాటి సత్యం మాజీ ప్రధాన కార్యదర్శి బాసాని సురేషు మాజీ మండల అధ్యక్షుడు వంగర సురేష్ గ్రామ కమిటీ అధ్యక్షులు బెజ్జూరు వెంకన్న కూచన సతీష్ కుసుమ వెంకటేశ్వర్లు బెజ్జూరి శ్రీకాంత్ కూచన సురేష్ కోడం చిన్ని లక్ష్మీనారాయణ వంగరి ప్రవీణ్ అజయ్ లింగాల రమేష్ బాసాని లాలయ్య ముకుంద స్వామి రవి లింగాల చరన్ వంగరి రామ్మూర్తి అనిరుద్ తదితర కుల బాంధవులు పాల్గొన్నారు

# బయ్యారం చెరువు నిండా నీరు

**-చెరువు నీరు అందక రైతుల ఇక్కట్లు**

**-తరుణం దాటిపోతే నాట్లు ఎలా వేయాలంటున్న రైతులు**

**-చెత్తచెదారంతో నిండిన కాలువలు**

**-చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న ప్రజాప్రతినిధులు**





***బయ్యారం,ఆగస్టు5,ప్రభాతవార్త:***

కాకతీయుల కాలం నాటి బయ్యారం చెరువుకి పాలకుల, అధికారుల నిర్లక్ష్యంతో కాలువ పూడికకతీత పనులు పూర్తికాకపోవడంతో రైతులు వరినాట్లు వేసుకోవడానికి నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖరీఫ్ పంట కాలం ఆగస్టుతో ముగుస్తుండడంతో నేటి వరకు పెద్దకాలువ పనులు పూర్తికాకపోవడంతో ఆయకట్టు రైతులు సాగునీరు అందక తీవ్ర ఆందోళనలో ఉండిపోయారు. చెరువు నిండా నీరు ఉండి కూడా నీటిని అందించలేని దయనీయ స్థితిలో పాలకులు పనిచేస్తున్నారని రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఇటీవల ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పెద్దచెరువు కాలువ మరామత్తు పనులను జూలై 3న ఇరిగేషన్ శాఖ ద్వారా సుమారు 36లక్షలు వెచ్చించి కాలువ పనులు ప్రారంభిస్తున్నట్లు హడావిడి చేసినా నేటి వరకు పెద్దకాలువ పనులు పూర్తికాలేదు. బయ్యారం చెరువు 12 నుండి 14వందల ఎకరాల విస్తీర్ణం ఉంటుంది. చెరువు తూముల నుండి ప్రధానంగా మూడు పెద్ద కాలువలు, ఇర్సు లాపురం, ధర్మాపురం, గుండ్లోరి, వెంకట్రాంపురం, తునిక కాలువల ద్వారా సుమారు 8నుండి 10కిలోమీటర్ల మేర కాలువలు విస్తరించి చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తున్నాయి. కాలువలు చెత్త, పిచ్చిమొక్కలు, మట్టితో పెరుకపోయి గండ్లు పడి ఉన్నాయి. ప్రధాన కాలువల ద్వారా రైతుల వ్యవసాయ పంటపొలాలకు 14నుండి15వేల ఏకరాల వరకు వీటిని అందిస్తాయి.

బయ్యారం చెరువు తూముల ద్వారా ఎమ్మెల్యే కోరం కనకయ్య జూలై 27న తూములను ఓపెన్ చేసి ప్రారంభించినట్లు హడావీడి చేశారు. నాటి నుండి నేటి వరకు కాలువల ద్వారా నీరు రాక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. చెరువు కింద పొలాల రైతులు 10వేల ఏకరాల వరకు వరి విత్తనాలను వెదజల్లు పద్దతిలో విత్తుకోవడం జరిగింది. విత్తుకున్న విత్తనాలకు నెల రోజుల గడిచినా చెరువు అందకపోవడంతో విత్తనాలు వాడిపోతున్నాయి. మరికొంతమంది రైతులు తమతమ పొలాలు దుక్కులు దున్నుకొని నీరు రాకపోవడంతో వరినాట్లు పడక దుక్కులు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**-బయ్యారం రైతు:బాలిని వీరభద్రం**



వెదజల్లు పద్ధతిలో వరి విత్తనాలను విత్తాను. గుండ్లోరి కాలువ కింద కౌలుకు తీసుకొని పొలం చేస్తున్నా కాలువలో చెత్త పెరుకపోయి నీరు రాకపోవడంతో పొలాలు ఎండిపోతున్నాయి. అధికారులు ఉపాధిహామి పనుల్లో పంటకాలువల మరామత్తు పనులు చేయించి ఉంటే నేడు ఈ దుస్థితి వచ్చేది కాదని ఆవేదన వ్యక్తం చేస్తూ తెలిపారు.

**-జాఫ్రాబాద్ రైతు జేత్‌రాం:**



చెరువు నిండిన కాలువల్లో పూడికతీత పనులు పూర్తికాకపోవడంతో పంటలకు నీరందక ఇబ్బందులు పడుతున్నా మన్నారు. ప్రతి యెటా చెరువు నిండిన తర్వాత కాలువల ద్వారా నీటిని విడుదల చేస్తూ ఆదరాబాదరాగా పనులు చేసి వెళ్తారన్నారు. ఇప్పటి వరకు కాలువల్లో నీరు రాకుంటే పంటలు ఎలా పండుతాయని విమర్శించారు. నీటికి ఇబ్బంది ఉందని వరి విత్తనాలను చల్లుకున్నామని, చెరువు నిండా నీరు ఉన్నా నీరు ఎప్పుడు వస్తాయో ఎవరికి తేలిదని, ఇలా ఉంటే ఎవరిని అడగాలని ఆవేదన వ్యక్తం చేశారు.

**-బయ్యారం ఇరిగేషన్ ఏఈ:అఖిల**

కాలువల పనుల వలన రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది. కాలువలపై డ్రాపులు నిర్మించాం. ధర్మాపురం, నక్కల, తునిక కాలువ పనులు పూర్తి అయ్యాయి. సాగరం కాలువ, గుండ్లోరి, పెద్ద కాలువ పనులు రెండు,మూడు రోజుల్లో పూర్తి అవుతాయని తెలిపారు.

# నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-ఆహార భద్రత కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే**



***నల్లబెల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త***

నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం నల్లబెల్లి మండలంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఆహార భద్రత కొత్త రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని కొత్త రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం రాగానే కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోందన్నారు. రాష్ట్రంలో 95 లక్షల కుటుంబాలకు ఉచితంగా సన్న బియ్యం, బహిరంగ మార్కెట్‌లో రూ.55 విలువైన సన్న బియ్యం ఇప్పుడు ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికి 1200 రూపాయల సన్న బియ్యం నెలకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. నల్లబెల్లి మండలంలో కొత్తగా 1200 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు అయినాయని అన్నారు. గతంలో ఉన్న 12400 రేషన్ కార్డ్సలో కొత్తగా కుటుంబ సభ్యులను చేర్చడం జరిగింద న్నారు అలాగే పది లక్షల వరకు ఉచిత వైద్యం రాజీవ్ ఆరోగ్యశ్రీతో అందిస్తూన్నామని అన్నారు నర్సంపేట నియోజకవర్గంలో యూరియా కొరత ఎక్కడ లేదని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇది ప్రజల రాజ్యం ఇప్పటికే నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేసామన్నారు. త్వరలోనే మరో నాలుగు వేల ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డీవో ఉమా రాణి, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ డీఎస్‌వో కిష్టయ్య, ఎంఆర్వో, ఎంపిడివో,ప్రభుత్వ అధికారులు, మండల ప్రజలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




## కిరాణ వర్తక సంఘం 60వ వార్షిక దినోత్సవం

***నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త***



కిరాణా వర్తక సంఘం నూతన కార్యాలయ భవనం ఏర్పాటు చేసుకోగా పట్టణంలో 69 మంది వ్యాపారస్తులు కుటుంబ సమేతంగా పాల్గొని 60వ సంవత్సరపు వార్షికోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు దాసరి నరసింహ రెడ్డి మాట్లాడుతూ గతంలో 1965 సంవత్సరంలో కొనసాగుతున్న వ్యాపారంలో కిరాణం, బట్టల వ్యాపార సంఘాలు కలిసి వ్యాపారం కొనసాగా కొద్ది కాలంలో రెండు విడివిడిగా విభజన చెందగా కిరాణా వ్యాపార వర్తక సంఘం కొనసాగుతూ 2005 సంవత్సరం నుండి 2025 ఇప్పటివరకు ఏకగ్రీవంగా అధ్యక్ష ఉపాధ్యక్ష ప్రధాన కార్యదర్శి పదవిలో కొనసాగుతున్నందున తోటి వ్యాపారస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దాసరి నరసింహారెడ్డి, పుట్టా రామస్వామి, సోల్తి చిన్న సాంబయ్య, గందె శ్రీనివాస్ గుప్తా, వజినేపల్లి లక్ష్మయ్య, బుస్సా బిక్షపతి, పుల్లూరి లక్ష్మీనారాయణ, అడ్వకేట్ లక్ష్మీనారాయణ సోల్తి వెంకట రాజ్ కుమార్, బండి వేణు, పుల్లూరి వేణు, గాదగోని బిక్షపతి గౌడ్ ,శ్రీరాముల పోశెట్టి స్వామి, కొడకండ్ల శ్రీధర్, సింగిరికొండ మనోహర్, మల్యాల నవీన్ కుమార్, రాచర్ల నాగరాజు, మల్యాల రాజు, బీరవెల్లి శంకర్, లింగం కుసుమ సూరయ్య, ఆడెపు రవీందర్, చిమ్మని రాజు, బూర నరేష్, దుబ్బా రమేష్, శిలగాని సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబాగాంధీ పాఠశాలను సందర్శించిన డిఎంహెచ్‌వో

***ఖానాపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త***



మండలంలోని అశోక్‌నగర్‌లో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ సాంబశివరావు సందర్శించి కిశోర రక్ష కార్యక్రమాన్ని పర్యవేక్షి ంచారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విద్యార్థులందరికీ పరీక్షలు చేసి వారి ఆరోగ్య విషయాలను హెల్త్ ప్రొఫైల్ కార్డులో రాయాలని అందరికీ అన్ని పరీక్షలు చేసి నమోదు చేయాలని కోరారు. ప్రతి విద్యార్థి యొక్క ఆరోగ్యం శారీరకంగా మానసికంగా బాగున్నప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పలు పరీక్షల ద్వారా పోషకాహార లోపం వల్ల కానీ ఇతరేమైనా అనారోగ్య సమస్యలున్నా కూడా వాటికి తగిన విధంగా మందులు అందించాలన్నారు. ఆరోగ్య విద్య ద్వారా, రిఫరల్ సర్వీస్ ద్వారా వారిని ఆరోగ్యవంతులుగా చేయడం దీని యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. అనంతరం హాస్టల్లోని స్టోర్ రూమ్ ,వంటగది భోజనశాల మొదలగు వాటిని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పల్లె డాక్టర్ కల్పన, ఆర్‌బీఎస్‌కే డాక్టర్ రవీందర్,హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ నవీన్, ఎన్‌సీడీ నర్సింగ్ ఆఫీసర్ సబిత, వైద్య సిబ్బంది రమాదేవి, రమ్య,దివ్య, అన్నపూర్ణ ప్రిన్సిపాల్ మేనక ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పోలీస్టేషన్‌లో మొక్కలు నాటే కార్యక్రమం

***చెన్నారావుపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త***



చెన్నారావుపేట పోలీస్టేషన్‌లో మంగళవారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. వన మహోత్సవంలో భాగంగా పోలీస్టేషన్ ఆవరణంలో ఎస్ఐ రాజేష్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలు నాటారు. అనంతరం నాటిన మొక్కలను కాపాడుకోవడం వల్ల పర్యావరణం మెరుగు అవుతుందన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. ఏఎస్ఐ లక్ష్మణమూర్తి, హెడ్‌కానిస్టేబుల్ ఇస్తారి, సిబ్బంది, క్రాంతి కుమార్, జగదీష్, స్వామి, యాకన్న, పూలమ్మ, సురేష్, ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తరలింపు వాహనాల సమాచారం ఐసిసిసికి అనుసంధానం చేయాలి

## బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

## ఐసిసిసి కేంద్రాన్ని ఆకస్మికం గా తనిఖీ చేసిన కమిషనర్

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*



చెత్త తరలింపు వాహనాల సమాచారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసిసిసి) కి అనుసంధానం చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు. మంగళ వారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐసిసిసి కేంద్రాన్ని కమిషనర్ ఆకస్మికం గా తనిఖీ చేసి నిర్వహణ తీరును అధికారులు సిబ్బందినీ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సానిటేషన్ కు సంబంధించిన వాహనాలైన స్వచ్ఛ ఆటోలు చిత్త తరలింపు ట్రాక్టర్లు జెసిబి లు టిప్పర్లు అనుసంధానం చేయాలని ఇట్టి వాహనాలు పనిచేస్తున్నాయా? వాహనాలు ఆగితే ఎందుచేత ఆగాయి? అని ఐ సి సి సి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ద్వితీయ ట్రాన్స్ఫర్ స్టేషన్ లలోని పార్కింగ్ ప్రాంతాల్లో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని సానిటరీ ఇన్స్పెక్టర్ల వారిగా కేటాయించిన వాహనాలకు ప్రత్యేక గుర్తింపు నంబర్ లను కేటాయించడం జరిగిందని అట్టి లింక్ ను సొల్యూషన్ వారికి అందజేసిన తర్వాత ఆప్ ద్వారా వాహన దారులు డౌన్లోడ్ చేసుకోవాలని తర్వాత ఎవరి లింక్ వారికి అందజేసిన అనంతరం సానిటరీ ఇన్స్పెక్టర్ల వారిగా ఎక్సెల్ షీట్ తయారుచేసి రెగ్యులర్ గా మానిటరింగ్ చేయాలని 24/7 డ్యూటీ లో అందుబాటులో ఉండాలని అలారం సిస్టమ్ పనిచేయాలని డంప్ యార్డ్ లో ట్రాన్స్ఫర్ స్టేషన్ లు పనిచేయడం లేదని వాటికి వెంటనే మరమ్మతులు పూర్తి చేయించి ఐసిసిసి కి అనుసంధానించి పని చేసేలా చూడాలని డి సెంట్రలైజ్డ్ కలెక్షన్ సిస్టం ను ఏర్పాటు చేయాలని డి సెంట్రలైజ్డ్ ట్రాన్స్ పోర్ట్ కేంద్రాలను విలీన గ్రామాల్లో ఏర్పాటు చేయాలని కాంపాక్టర్ లను పునరుద్ధరించి 3 వాట్స్ సామర్థం తో ఒక్కో కాంపాక్టర్ ను ఏర్పాటు చేయడం వల్ల ట్రాన్స్ ఫర్ స్టేషన్ లపైన భారం తగ్గుతుందని ప్రతి డివిజన్ లో ఇద్దరు కంటే ఎక్కువ జవాన్ లు ఉన్న ప్రాంతాల్లో వారిని గుర్తించి ఐ ట్రావెల్ వారు నిర్వహించే సర్వే లో వారిని వినియోగించుకోవాలని ఇంకా అదనం.గా ఉన్న జవాన్ లను టీమ్ లుగా ఏర్పాటు చేసి ప్లాస్టిక్ ఎన్ఫోర్స్మెంట్ లలో వినియోగించే విధం గా చూడాలని సి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఐ టి మేనేజర్ రమేష్ ఐసిసిసి సిబ్బంది పాల్గొన్నారు.




# 13నచలోవికలాంగుల మహా గర్జన: ఎమ్మార్పీఎస్

*భీమదేవరపల్లి ఆగస్టు 5 ప్రభాతవార్త:*



హైదరాబాదులో వికలాంగుల పెన్షన్ మహాగర్జన విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం రోజున ఎమ్మార్పీఎస్ నాయకులు కడారి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ సుష్ణవ నియోజకవర్గ ఇన్చార్జ్ మాట్ల వెంకటస్వామి ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 6000, ఒంటరి మహిళా వితంతువుల వృద్ధుల చేనేత గీత బీడీ కార్మికుల పెన్షన్ 4 వేలకు కండరాల క్షీ ణత 15 వేల పెంచాలని ఈనెల 13న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించబోయే పెన్షన్ దారుల మహా గర్జన విజయవంతం చేయడానికి ఈ నెల 7న హనుమకొండ జిల్లాలో సన్నాహక సభ కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాకకు విజయవంతం చేయడం కోసం ఎమ్మార్పీస్ నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మాడుగుల ప్రభుదాస్, విహెచ్ఎస్ నాయకులు కొండ్ర సత్తయ్య గంగారపు కవిత రెంటాల జయ కుమారస్వామి వీర ప్రతాప్ సంఘ శ్రీకాంత్ మంద వీరస్వామి బుద్ధి ఒడెలు ఘనమైన కుబ్రయ్య దొడ్డి అయిలయ్య సారయ్య కడారి స్వామి ములుగు ఓదెలు చిట్యాల బాబు రంగు సంపత్ సంఘ వీరయ్య జక్కుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# తొందరగా ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చెయ్యాలి

## జిల్లా కలెక్టర్ స్నేహ శబరిస్

*ప్రభాతవార్త ఎలుకతుర్తి*



మండలములోని వీరనారా యణపూర్ గ్రామానికి మంగళవారం రోజున ఇందిరమ్మ ఇళ్లను జిల్లా కలెక్టర్ స్నేహ షబరిస్ పరిశీలించి ఈ సందర్భంగా మాట్లాడారు ప్రభుత్వము ఇచ్చినటువంటి ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తిచేయ్యాలని అన్నారు వీరనారాయణ పూర్ ను అభివృద్ధి పథకంలో తీసుకురావాలని వారు సూచించారు అదేవిధంగా సాంక్షన్ అయిన ఇందిరమ్మ ఇండ్లను కట్టని వారు ఎవరైనా ఉంటే రద్దుచేసి కొత్తవారికి ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పూల్లూరు శ్రీధర్ రావు నాయకులు మండ వెంకన్న సుమన్ గౌడ్ లబ్ధిదారులు గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# నిర్దేశిత మార్గదర్శకాలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు

## కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నగరం లోని పలు ప్రాంతాలలో నిర్మాణ అనుమతుల దస్త్రాల క్షేత్ర స్థాయి పరిశీలన

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

భవన నిర్మాణాల్లో నిర్దేశిత మార్గదర్శకాలు పాటిస్తేనే భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేస్తామని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు మంగళవారం నగర పరిధిలోని కాకతీయ కాలనీ ఫేజ్ 2, కాశీబుగ్గ, డాక్టర్స్ కాలనీ ప్రాంతాల్లో కమిషనర్ ప్రత్యక్షం గా భవన నిర్మాణ అనుమతుల కొరకై వచ్చిన దస్త్రాలను పరిశీలించి కొలతలు వేసి నిర్ధారణ జరిపి నమోదు చేసిన కొలతలు సమర్పించిన దస్త్రాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భం గా పైడిపల్లి లోని రెండు పడక గదుల సముదాయాన్ని కమిషనర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏ సి పి రజిత టి పీఓ ఏర్షాద్ ఇంచార్జి ఈ ఈ సంతోష్ బాబు డి ఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ గుర్తింపుతో సకాలంలో "చేయూత" ను అందించాలి

## చేయూత పెన్షన్ రాష్ట్ర డైరెక్టర్ గోపాల్ రావు

*వరంగల్ బ్యూరో, ఆగస్టు 5 ప్రభాతవార్త:*



చేయూత పెన్షన్లను ముఖ గుర్తింపు పద్ధతి ద్వారా సకాలంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందజేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని చేయూత పెన్షన్ రాష్ట్ర డైరెక్టర్ గోపాల్ రావు సూచించారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశానుసారం డిఆర్డిఏ ఆధ్వర్యంలో హనుమకొండ డిసిసి బ్యాంక్ ఆడిటోరియంలో ఎంపీడీవోలు, సెక్షన్ క్లర్కులకు, పంచాయతీ కార్యదర్శులకు మున్సిపల్ కమిషనర్లకు, బిల్ కలెక్టర్లకు చేయూత పెన్షన్ లపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామపంచాయతీలో పెన్షన్ పంపిణీ వివరాలకు సంబంధించిన రిజిస్టర్ ల నమోదు తప్పనిసరి అన్నారు. అంతేకాకుండా మరణించిన పెన్షన్ దారులను వెంటనే ఆన్లైన్ నుండి తొలగించుటకు సత్వర చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో జెడ్పి సీఈవో రామిరెడ్డి డిఆర్డిఓ కంసల్యాదేవి డిపిఓ, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు వెంకటరమణ శంకర్ నాయక్ సెర్ప్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు రేవతి, దాసు ఏపీఎంలు సారయ్య, శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన గిరిజనేతరుడు పై కఠిన చర్య తీసుకోవాలి : తుడుందెబ్బ

*కొత్తగూడ ఆగస్టు 05 ప్రభాత వార్త*

మండలం లోని, కొత్తపల్లి గ్రామంలో ఆదివాసీ రైతు మోకాళ్ళ సుధీర్ కు సంభందించిన వ్యవసాయ భూమి లో వేసిన మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన గిర్జనేతర పెట్టుబడి దారి ఐన వెలమ కులపు దోపిడీ దారుడు, ఢిల్లీ మోహనరావు పై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రపంచ దినోత్సవం చేసుకునే ముందే ఆదివాసీ ల పై ఈ దమణ కాండ చేయడం విచారకరంగా వుందనారు. ఆదివాసులు గర్జనేతర ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలనీ,అధికార యంత్రాంగం కూడా అలసత్వం వహించకుండా,చర్యలు తీసుకోవాలి అన్నారు. ఆయన వెంట ఉద్యోగ సంఘ అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం, బాధితులు సుధీర్ ఉన్నారు.

# పెంచికలపేటలో పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

*ప్రభాత వార్త ఎల్కతుర్తి.. ఎల్కతుర్తి*

మండలం పెంచికల్ పేట్ గ్రామం లో మొక్కజొన్న, పత్తి పంటలను వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ వెంకట్ రెడ్డి, ఏడీఏ ఆదిరెడ్డి ఏఓ రాజ్ కుమార్ మంగళవారం పరిశీలించారు. మక్కలోపోషకాల లోపం, నల్ల తామర పురుగుల ఉధృతిని గమనించి, రైతులకు సూచనలిచ్చారు. పత్తిలో పేనుబంక, పచ్చదోమ, తామర పురుగుల ఉధృతి ని గమనించారు. బెట్ట పరిస్థితులలో పత్తిలో రసం పీల్చే పురుగుల బెడద ఎక్కువగా ఉన్నదని, వీటి నివారణకు ఆసిటమీప్రిడ్ 40 గ్రాములు ఎకరానికి, థయామితక్సమ్ 40 గ్రాములు ఎకరానికి నీమ్ ఆయిల్ తో కలిపి పిచికారీ చేయాలన్నారు. మొక్కజొన్నలో తామర పురుగుల నివారణకు ఫిప్రోనిల్ 400 గ్రాములు ఎకరానికి పిచికారీ చేయాలి న్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ రాములు, డాక్టర్ పద్మజ, డాక్టర్ మధు, సహాయ వ్యవసాయ సంచాలకులు ఆది రెడ్డి, ఏవో ఎం రాజ్ కుమార్, ఏఈఓ తిరుపతి, రైతులు పాల్గొన్నారు.



# సమస్యలు పరిష్కరించాలని యుఎస్‌పీఎస్ ధర్నా



**జనగామ టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త :** విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని, ఎన్నికల మ్యానిఫెస్టోను అమలుపరచాలని ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ (యూఎస్‌పీసీ) నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జనగామ జిల్లాకేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ జిల్లా స్టీరింగ్ కమిటీ నాయకులు చంద్రశేఖర్‌రావు, వివి రాజు, షరీఫ్, సత్తయ్య అధ్యక్ష వర్గంగా వ్యవహరించి నిర్వహించిన ధర్నాశిబిరానికి ముఖ్య అతిథులుగా రంజిత్ కుమార్, శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని, పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలన్నారు.



పెండింగ్ డీఏలను వెంటనే చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దుచేసి, ఓపీఎస్ ను అమలు చేయాలని, 317జీఓ వల్ల నష్టపోయిన ఉపాధ్యాయులందరినీ వారివారి సొంత జిల్లాలకు పంపించాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులందరికీ పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల సర్దుబాటు జీఓ 25ను సవరించాలని, సమగ్ర శిక్షఉద్యోగుల 29రోజుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలన్నారు. టైం స్కేల్ ఇవ్వాలని, వివిధ గురుకులాల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్, పార్ట్ టైం అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇవ్వాలని, నూతన జిల్లాలకు డీఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు ఎంఈఓ పోస్టులను మంజూరు చేసి, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఈనెల 23వ తేదీన పెద్ద ఎత్తున ఉపాధ్యాయులతో రాష్ట్రస్థాయి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం యుఎస్‌పీసీ నాయకులు జనగామ కలెక్టర్ కార్యాలయ ఏఏఓ సరస్వతి ద్వారా ముఖ్యమంత్రికి మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుఎస్‌పీసీ బాధ్యులు మదూరి




వెంకటేష్, అంకుషావలి, ఇప్ప రాంరెడ్డి, శాడ రవితో రాష్ట్ర బాధ్యులు శ్రీనివాసరావు, కుర్రెముల యాదగిరి గౌడ్, కళావతి, మంగు జయ ప్రకాష్, చిక్కుడు శ్రీనివాస్, రాజీరెడ్డి, వజ్రయ్య, లక్ష్మణ్‌జీ, కందుల శ్రీనివాస్, కృష్ణ, బాబయ్య, చొక్కయ్య, శివరాం, అఫ్సర్, శ్రీనివాస్, దూడయ్య, అశోక్‌లతో పాటు 100మంది ఉపాధ్యాయులు ధర్నాలో పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే మార్గం



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 5 ప్రభాతవార్త :** "పర్యావరణ పరిరక్షణకు మొక్కల పెంపకమే మార్గం" అని కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ అవెన్యూ ప్లాంటేషన్, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) సంయుక్త ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ ఆడిటోరియం ప్రాంగణంలో నిర్వహించిన వనమహోత్సవం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "వాతావరణ మార్పులు, జీవ వైవిధ్యం రక్షణ మొక్కలపై ఆధారపడి ఉంటుంది. మొక్కలు మన భావితరాలకు అత్యవసరం," అని చెప్పారు. విద్యార్థులు, సిబ్బంది, వాలంటీర్లను పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములవ్వాలని ఆయన ఆకాంక్షించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం మాట్లాడుతూ, మంగళవారం కార్యక్రమంలో పొగడ, అల్లనేరేడు, చిందుగా, టెర్మినేలియా లాంటి 350మొక్కలు నాటినట్టు తెలిపారు. వన మహోత్సవాన్ని విశ్వవిద్యాలయ క్యాంపస్‌లో మరికొన్ని రోజులు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం వాలంటీర్లు సుమారు 200 మంది పాల్గొన్నారని జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు టి. వెంకటేష్, డా. కుమారస్వామి, డా.టి.రాధిక, డా.సుజాత, డా.సౌజన్య, డా.శైలజ, డా.రత్నమాల, డా.ఆర్. ప్రవీణ్ కుమార్ తదితరులు హాజరయ్యారు. పాలక మండలి సభ్యులు ఆచార్య బి.సురేష్‌లాల్, డా.బి.రమ, డా.ఎన్.సుదర్శన్, డా.బి.సుకుమారి ఉత్సాహంగా మొక్కలు నాటారు. అవెన్యూ ప్లాంటేషన్ ఇంచార్జ్ డా.పి.వెంకటయ్య, అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవ రెడ్డి, జాతీయ సేవా పథకం కోఆర్డినేటర్ ఆచార్య ఈసం నారాయణతోపాటు పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు.

# మెనూప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** నాణ్యమైన ఆహారాన్ని మెనూ ప్రకారంగా విద్యార్థులకు అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సంబంధిత అధికారులతో జాఫర్‌గడ్ మండలంలో పర్యటించారు. ముందుగా కస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయం, నాలుగవరకం కస్తూర్బ బాలికలవసతి గృహం, తెలంగాణ ప్రభుత్వ ఆదర్శ పాఠశాల రహదారి సౌకర్యాలను పరిశీలిస్తూ విద్యాసంస్థలకు వెళ్లేదారి ఇబ్బంది కరంగా ఉండడాన్ని గుర్తించి, అంతర్గత రహదారుల నిర్మాణానికి తగిన ప్రతిపాదనలు ఇవ్వాలన్నారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, గర్ల్స్ హాస్టల్‌లను సందర్శించి వంటగదిని, స్టోర్ రూమ్‌ను పరిశీలించారు. కూరగాయలను పరిశీలించి ఎప్పటికప్పుడు తాజావి తెప్పించుకోవాలని తెలియజేసారు. గర్ల్స్ హాస్టల్ పరిశుభ్రతను పరిశీలించి ప్రశంసించారు. ప్రతిరోజు ఇలాగే పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట అదనపు డైరెక్టర్ సత్యమూర్తి, జిల్లాబాలికల పర్యవేక్షక అధికారి గౌసియా బేగం, మండల విద్యాధికారి రఘునందన్ రెడ్డి, ఇంజనీర్లు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్, కెజిబివి ప్రత్యేక అధికారి స్వప్న, గ్రామ పంచాయతీ సిబ్బంది గర్ల్స్ హాస్టల్ వార్డెన్ జ్యోతి ఉన్నారు.



# జనగామ వార్త

## రేణుకా ఎల్లమ్మ గుడిలో భక్తులను ఆకట్టుకున్న గాజులపూజ





**జనగామ టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త :** శ్రావణ మాసం పురస్కరించుకొని జనగామ పట్టణంలో మూడో వార్డు పరిధిలోని బాలాజీ నగర్ లో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి మహాలక్ష్మి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మవారికి ప్రీతికరమైన మంగళవారం శ్రావణమాసం సర్వ శుభప్రదమని, లోక కళ్యాణార్థమై మహిళలు సౌభాగ్యాన్ని కాంక్షిస్తూ కుటుంబ సంక్షేమానికి ప్రతీకగా భావిస్తారు . ఈ పూజ వల్ల స్త్రీలు సుఖసంతోషాలతో ఉంటారని నమ్ముతారు. అనంతరం అమ్మవారిని గాజులతో అలంకరించి గాజుల పూజ, సహస్ర కుంకుమార్చనలు ఆలయ పూజారి మారుపాక శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం పోసి కట్న కానుకలు సమర్పించారు. భక్తి గీతాలతో సహస్ర పారాయణాలతో భజనలతో అలరించారు. ఈ పూజ వల్ల అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని భక్తులు విశ్వాసిస్తారు. అమ్మవారికిష్టమైన నైవేద్యాలు సమర్పించారు. అనంతరం పసుపు, కుంకుమ, బొట్టు గాజులు పంపిణీ చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ పరిసర ప్రాంత భక్తులు విచ్చేసి తమ కోరికలు తీరాలని మొక్కుకొని ప్రసాదాలు స్వీకరించారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పోస్టులకు ఆహ్వానం

**జనగామ టౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త :** జనగామ జిల్లాకేంద్రంలోని స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాలతోపాటు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సీనియర్ రెసిడెంట్ (ఎస్ఆర్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జనగామ జిల్లా ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.నాగమణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవ వేతంతో కూడిన ఉద్యోగాలు, వివిధ డిపార్ట్మెంట్లలో సీనియర్ రెసిడెంట్ (ఎస్ఆర్) 28ఖాళీలు ఉన్నాయన్నారు. ఈనెల 12వ తేదీన చంపక్‌హిల్స్ మాతా శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్) కార్యాలయంలోని రెండవ అంతస్తులో ప్రిన్సిపాల్ కార్యాలయంలో ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు దరఖాస్తులను స్వీకరించబడునని తెలిపారు. 11గంటల నుంచి 4గంటల వరకు వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించబడునని తెలిపారు. ఆయా కేటగిరికి సంబంధించిన దరఖాస్తులను "డబ్లుడబ్లుడబ్ల్యు.జీఎంసీ.జనగాన్ " నుంచి ఒరిజినల్ ఫార్మెట్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అర్హత సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూకి హాజరుకావాలని ప్రకటన ద్వారా కోరారు.

## వెహికల్ ఇంచార్జ్‌గా చిట్టిమళ్ళ మణిచందన్



**ఎడ్యుకేషన్ కేయూ, ఆగస్టు 5 ప్రభాతవార్త :** కాకతీయ యూనివర్సిటీ నూతన వెహికల్ ఇంచార్జ్‌గా చిట్టి మళ్ళ మణి చందన్‌ను నియమిస్తూ, వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. ప్రస్తుత వెహికిల్ ఇంచార్జ్ శ్రీరామోజు కృష్ణమూర్తి పదవి కాలం పూర్తి కావటంతో ఈ ఖాళి ఏర్పడింది. మణిచందన్ తిరిగి ఉత్తర్వులు వచ్చే వరకు ఈ పదవిలో కొనసాగుతారన్నారు. ఈసందర్భంగా పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు మణిచందన్‌ను అభినందించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

**-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని**

*నర్సంపేట ఆగస్టు 5, ప్రభాతవార్త*



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిపిఐ పోరాటాలు చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కునమనేని సాంబశివరావు అన్నారు. మంగళవారంమేడ్చల్ జిల్లాలో ఈ నెల 19 నుండి 22 వరకు జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా కూనమనేని మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తా ఉన్న దేశంలో ఉన్న పేద మధ్యతరగతి ప్రజల సమస్యలు పరిష్కారం కాలేదు నిరుద్యోగ సమస్య నిరక్షరాస్యత భూమి సమస్య అనేక సమస్యల పరిష్కారం కాకపోవడం పరిపాలించే పాలకుల పెట్టుబడిదారి వర్గాలకు ఊడిగం చేసే ఆర్థిక వినాలని తీసుకురావడం వల్ల పేదవాడి పై పన్నుల భారం దానడ్య వర్గాలకు సబ్సిడీలు ఇచ్చే విధానాన్ని అమలు చేయడం వల్ల దేశంలో ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్య ప్రజలు మూడు పూటలా తిండికి నోచుకోని పరిస్థితి ఏర్పడ్డాదని ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక విధానాల పైన రాష్ట్ర మహాసభలలో చర్చించి రానున్న రోజుల్లో ప్రజల్ని ప్రజా పోరాటాల వైపు మళ్లించేందుకు మహాసభల్లో నిర్ణయాలు తీసుకుంటామని ఆ నిర్ణయాలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా పోరాటాలు బలపేతం అయ్యేవరకు గ్రామాల్లో సిపిఐ పార్టీనీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. అనంతరం వారిని స్థానిక నాయకులు సన్మానం చేశారు.

## నర్సంపేట వార్త

## కాలేశ్వరం ప్రాజెక్టుపై హరీష్ రావు వీడియో ప్రజంటేషన్

**- వీక్షించేందుకు తరలినా నర్సంపేట బి ఆర్ఎస్ శ్రేణులు**

*నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త*



నిజానిజాలు అవగాహన కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గం బిఆర్ఎస్ శ్రేణులు సోమవారం తరలి వెళ్లారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు వరంగల్ జిల్లా పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు వీడియో ప్రజెంటేషన్ చెప్పే నిజానిజాలు అవగాహన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు ఊకల్ ఎస్ ఎస్ గార్డెన్ కు బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు.

## బస్సులో పోగొట్టుకున్న మొబైల్ అందజేత

*నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త*




నర్సంపేట డిపో పల్లెవెలుగు బస్సు ఉదయం 9 గంటలకు వరంగల్ బస్టాండ్ వద్ద శాబోత్ రవితేజ అనే ప్రయాణికుడు బస్సు ఎక్కే క్రమంలో మొబైల్ ఫోన్ సీట్లో మర్చిపోయాడు అది గమనించిన కండక్టర్ పులిచేరి నరేందర్ నర్సంపేట బస్టాండ్ కంట్రోలర్ మల్లికార్జున్ ఆధ్వర్యంలో అతనికి మంగళవారం అందజేశాడు. పోగొట్టుకున్న మొబైల్ అందజేసి డ్రైవర్, కండక్టర్ లను డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మి ౣ అభినంధించారు.

## క్రీడా దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దొంతి

**-దాత సుబ్బారావును అభినందించిన ఎమ్మెల్యే**

*నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేముల పల్లి సుబ్బారావు దాతృత్వంతో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీకి ముందుకు వచ్చిన సుబ్బారావును ఎమ్మెల్యే అభినందించారు. ఈ పాఠశాలను దత్తత తీసుకుని విద్యార్థుల విద్యా భివృద్ధికి కృషి చేస్తున్న సుబ్బారావు ను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి సభ్యులు పెండెం రామానంద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, పిఈటి తిరుపతి, ఉపాధ్యాయులు. శంకర్, రామకృష్ణ, శంకరయ్య,వెంకట రాజేష్ సురేందర్ , ఝాన్సీ,కల్పన, మానస, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థికి అండగా నిలిచిన సుబ్బారావు

*నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో చదువుతున్న ఆవుల మనిదీపిక 4వ తరగతి,ఆవుల యశ్వంత్ 1 వ తరగతి చదువుతున్నారు. వీరి తండ్రి ఆవుల ప్రవీణ్ గుండె పోటుతో మృతి చెందడంతో స్కూల్ ఫీజు చెల్లించని పరిస్థితుల్లో ఉన్నారు. విద్యార్థులకు నేనున్నానని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావు విద్యార్థులను హక్కున చేర్చుకొని పదవ తరగతి వరకు ఉచిత విద్యను అందిస్తానని తల్లి ఆవుల ధనలక్ష్మి ౣ హామి పత్రాన్ని అందజేశారు.

## గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్‌ని స్మానించిన విద్యార్థి నాయకులు

*నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త*



ఇటీవల డాక్టరేట్‌ను అందుకున్న గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డా. వేములపల్లి సుబ్బారావును మంగళవారం విద్యార్థి నాయకులు సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడే పేద పిల్లల పైన ప్రేమ చూపుతూ పిల్లల బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దిన పేద పిల్లల కోసం ఇంకెన్నో సామాజిక సేవలు అందించాలని నిరంతరం ప్రజలపై ప్రేమ చూపుతూ కార్పొరేట్ స్థాయిలో పేద పిల్లలకు విద్యను అందిస్తూ తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నారన్నారు. పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులు కోల్పోయిన పిల్లల కు ఉచితం విద్యను అందిస్తూ ఖానాపురం, నర్సంపేటలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించి పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం గౌరవ డాక్టరేట్ను సు బ్బారావుకు అందచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

## దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎంపిడివో రవికి సన్మానం

*నల్లబెల్లి, ఆగస్టు 5, ప్రభాతవార్త*

నల్లబెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి పసరగొండ రవికి దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు బొట్ల దయాకర్, బట్టు సాంబయ్య, బొమ్మ కంటి అనిల్‌లు మాట్లాడుతూ మండల అభివృద్ధి అధికారి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే ప్రజా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించుటలో మొదటి వరుసలో ఉంటూ సేవలు అందించాలని తద్వారా సమాజంలో పేరు ప్రఖ్యాతులు సంపాదిస్తారని సమాజంలో మంచి గౌరవం అంతస్తులు పెంపొందుతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కొండి అశోక్, బొట్ల నరేష్, కోకిల సుభాష్, ఈదునూరి పేతురు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించిఎమ్మెల్యే

*నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త*



పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అదనపు గదులను నిర్మాణం చేపట్టాలని కోరగా త్వరలోనే నూతన బిల్డింగ్ నిర్మాణం చేపట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

## ద్వారకపేటలో పద్మశాలిల సభ్యత్వ నమోదు

*నర్సంపేట, ఆగస్టు 5, ప్రభాతవార్త*

పట్టణంలోని ద్వారకపేటలో అఖిల భారత పద్మశాలి సంఘం నర్సంపేట పట్టణ కమిటీ అధ్యక్షులు గాజుల సాంబయ్యనేత అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్‌నేత ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ద్వారకపేట కులబాంధవులు సభత్వ నమోదుపై హర్షం వ్యక్తం చేశారు. నర్సంపేట పట్టణంలోని అన్ని వార్డుల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడతామని అధ్యక్షులు గాజుల సాంబయ్య నేత తెలిపారు. ప్రధాన కార్యదర్శి బాల్నే జగన్ నేత మాట్లాడుతూ పట్టణ కమిటీని మరింత బలోపేతం చేస్తామన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపడుతామన్నారు.. ఈ కార్యక్రమంలో బాసాని సుదర్శన్ నేత, బలభద్ర రవీందర్ నేత,పెండం రాజు నేత, పెండం భాస్కర్ నేత,పెండెం వెంకన్న, పెండెం నరేందర్, సామాల కమలాకర్ నేత,ఆడెపు చంద్రశేఖర్ నేత, ఆడెపు రాజయ్య నేత, సమ్మయ్య నేత, బంక పరమేష్ నేత, తుమ్మ ఏకాంబ్రం నేత, ఆడెపు రమేష్ నేత, మార్త రాజేందర్ నేత, గుల్లపెల్లి సుధాకర్ నేత,, వడిచర్ల సమ్మయ్య నేత, బూర చెందర్ రావు నేత, కొండ్లె క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



# రైతులు, ప్రజలు నీటి కోసం పాట్లు పడుతుంటే ప్రభుత్వం కమిషన్ల కోసం చూస్తుంది

*భూపాలపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త*

జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలోని 665 పేజీలో కాంగ్రెస్ ప్రభుత్వం 60 పేజీలు మాత్రమే ప్రజల ముందుకి తీసుకొచ్చి తెలంగాణ గొంతు తడపడానికే కేసీఆర్ కాళేశ్వరం నిర్మిస్తే కమిషన్ల పేరిట, మీడియాను అడ్డుపెట్టుకుని నిత్యం బురద జల్లుతున్నది. దుర్మార్గపు కాంగ్రెస్ సర్కార్ యొక్క ప్రచారాన్ని తిప్పికొడుతూ రాష్ట్ర మాజీ నీటి పారుదల,హెల్త్ మినిస్టర్, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు చేసిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి వీక్షి ంచిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గం ఇంచార్జి గండ్ర వెంకట రమణా రెడ్డి అనంతరం మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ అన్ని అనుమతులతో నిర్మించిన కాళేశ్వరం మీద విషం చిమ్ముతున్నది కాంగ్రెస్ పార్టీ.ఎంతో కమిట్మెంట్తో కట్టినటువంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై ఈ ప్రభుత్వం దుర్మార్గంగా, ఏ రకంగానైనా కేసీఆర్ గారి పేరును చెడగొట్టేలా తప్పుడు ప్రచారం చేస్తావున్నారు.ఈ ప్రభుత్వం



వచ్చి రెండు సంవత్సరాలు అయింది. ఇప్పటికీ కాలయాపన చేస్తున్నది తప్ప కుంగిన పిల్లర్లను రిపేర్ చేయడంలో గాని, పంపులు ఆన్ చేయడం లో కానీ చేయకపోవడం దురదృష్టకరం, ఇప్పటికీ నేను, మా పార్టీకి సంబంధించినటువంటి చాలామంది ఆ ప్రాజెక్టును విజిట్ చేస్తున్నప్పుడు వేల టీఎంసీల నీళ్ల సముద్రంలో కలవడానికి వెళ్తా ఉన్నాయని గ్రహించి ప్రభుత్వాన్నికి అర్థం అయ్యేలా చేసిన పట్టింపు లేదు. నిజంగా ఈ ప్రభుత్వాన్నికి తెలంగాణ ప్రజల పట్ల కమిట్మెంట్ ఉంటే తక్షణమే ఎందుకు మోటార్ ఆన్ చేయడం లేదు, నీటిని రాష్ట్ర ప్రయోజనాలకు ఎందుకు ఉపయోగించడం లేదు. ఆ కుంగిన పిల్లర్లను పక్కకు పెట్టిన కేవలం మోటార్లు ఆన్ చేస్తే మరి ఈరోజు హైదరాబాదు వరకు కూడా నీళ్లు తీసుకెళ్లే అవకాశం ఉన్నది.ఇప్పటికే రాష్ట్రంలో కరువు చాయలు కనబడతావున్నాయ్ం. రాష్ట్రంలో వానలు అప్పుడప్పుడు పడుతున్న రైతులకు ఉపయోగకరమైన వర్షాలు పడటం లేదన్నారు. ప్రాజెక్ట్ నిర్మించడానికి 1 లక్ష రూపాయలు కాలేదు కానీ లక్ష కోట్ల కుంభకోణం ఎక్కడ జరిగింది అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా పారిపోతున్న సందర్భంగా చేస్తున్న ఈ చర్యలు డైవర్షన్ పాలిటిక్స్ లో భాగమే. ఈ ప్రభుత్వం చేస్తున్నటువంటి ఎత్తుగడలని ఎప్పటికప్పుడు ఎండగడతామని ఈ ప్రభుత్వాన్ని నీడలా వెంబడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మెరుగైన విద్యుత్ సరఫరా చర్యలు చేపట్టాలి

*భూపాలపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త*



భూపాలపల్లి సర్కిల్ పరిధిలోని భూపాలపల్లి మరియు ములుగు జిల్లాలలో మెరుగైన విద్యుత్తు సరఫరాకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఎన్పీడీసీఎల్ డైరెక్టర్(ఆపరేషన్) మధుసూదన్ సూచించారు. భూపాలపల్లి సర్కిల్ పరిధిలో గత జులైలో సాధించిన లక్ష్యాలు, ఆగస్టులో చేపట్టాల్సిన పనులపై మంగళవారం భూపాలపల్లిలోని ఇల్లందు క్లబ్ లో విద్యుత్తు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వర్షా కాలంలో 33కేవీ మరియు 11కేవీ ఫీడర్ ట్రిప్పింగ్స్ తగ్గించి విద్యుత్ అంతరాయాలు తగ్గించాలని చెప్పారు. నూతనంగా 33కేవీ ఇంటర్ లింకింగ్ లైన్లను వేగంగా పూర్తి చేయాలని, నియంత్రికల వైఫల్యాలను తగ్గించాలని మరియు ఫెయిల్ అయిన నియంత్రికలను త్వరగా రిపేర్లు చేసి వినియోగదారులకు ఇబ్బంది పెట్టకుండా ఇవ్వాలని సూచించారు. వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లను జాప్యం లేకుండా పనులు వేగవంతం చేసి సర్వీసులు ఇవ్వాలన్నారు. సమీక్షలో చీఫ్ ఇంజినీర్ రాజుచౌహన్, ఎస్ఈ మల్చూర్, డీఈ (టెక్నికల్) వెంకటేశం, భూపాలపల్లి డీఈ పాపి రెడ్డి, ములుగు డీఈ నాగేశ్వర్ రావు, ఎం ఆర్ టి డీఈ సదానందం, ఏడీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## నా వ్యవసాయ భూమిలో నష్టం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

*టేకుమట్ల ఆగస్టు 5 ప్రభాతవార్త:*



నా వ్యవసాయ భూమిలో నష్టం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బిక్కినేని సంపత్ రావు అధికారులను కోరారు. మంగళవారం టేకుమట్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బిక్కినేని సంపత్ రావు మాట్లాడుతూ. దుబ్యాల గ్రామ శివారు సర్వేనెంబర్ 46 లో భూమి 2.29 గుంటల వ్యవసాయ భూమి కలిగి ఉన్నాను. గత 23 సంవత్సరాల క్రితం జిల్లా సర్వేయర్ ద్వారా సర్వే చేయించుకొని సాగు చేసుకుంటున్నాను. గత పది సంవత్సరాల నుండి మా భూమి పక్కన భూమి గల బిళ్ళ కంటి సంపత్ రావు, బిల్లా కంటి జగపతిరావు అనే వారు మా గ్రామానికి చెందిన వారు హద్దుల విషయంలో నాతో పలుమార్లు గొడవలు పడ్డారు. వారిపై కేసులు కూడా నమోదయ్యాయి. నవంబర్ 2024 సంవత్సరంలో జిల్లా కోర్టు ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ తీసుకోవడం జరిగిందన్నారు. గత నెల 28వ తారీఖున అర్ధరాత్రి సమయంలో 2 లక్షల విలువగల మొరం గడ్డను,40 వేల విలువ గల వేప చెట్లను, 4 నాలుగు టేకు చెట్లను, 10 ఈత చెట్లను ధ్వంసం చేసి జెసిబి తో ట్రాక్టర్ల సహాయంతో బిల్లాకంటి సంపత్ రావు వ్యవసాయ భూమిలో పోసుకున్నారు. ఇట్టి విషయంపై గత నెల 29 తారీఖున సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సర్వే చేసి నాకు తగు న్యాయం జరపాలని కోరారు.

## గని మేనేజర్ ను సన్మానించిన పద్మశాలి సంఘం నాయకులు

*భూపాలపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త*

భూపాలపల్లి ఏరియాలో ని కేటీకే ఆరవ గనికి ఇటీవల బదిలీపై వచ్చిన గొల్లపల్లి సంపత్ ను జిల్లా పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. గని ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఘన మేనేజర్ సంపత్ ను జిల్లా పద్మశాలి సంఘం నాయకులు ఎలగొండ రాజేంద్రప్రసాద్ అడ్డగట్ల శ్రీధర్ పేరాల రవి గనికి చెందిన పలువురు పద్మశాలి కులస్తులు బొకే అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు.




## కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే

**విద్యార్థినీల ఆరోగ్య పరిస్థితిపై ఆరా...!**

**ప్రిన్సిపాల్ పై చర్య పై డిమాండ్**

*చిట్యాల, (మొగుళ్ళపల్లి)ఆగస్టు 5 ప్రభాతవార్త :*



మొగుళ్లపల్లి మండలం కోర్కిశాల గ్రామంలో ని కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాల విద్యార్థినీలు ఫుడ్ పాయిజన్ తో వాంతులు, విరేచనాలతో అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మంగళవారం ఆశ్రమ పాఠశాలను సందర్శించి, విద్యార్థినీల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాల నిర్వహణ సక్రమంగా లేదని , అందుకు తోడు మెనూ ప్రకారం విద్యార్థినిలకు పౌష్టికాహారం అందించడం లేదని మండిపడ్డారు. ప్రిన్సిపల్, వంట మనుషులు తీవ్రమైన నిరక్ష ్యంతో ఉన్నారని , కుళ్లిపోయిన కూరగాయలను విద్యార్థినిలకు వండి పెడుతున్నట్లు ఆరోపించారు. తాను స్వయంగా సందర్శన సందర్భంగా ఆ పరిస్థితిని గమనించినట్లు పేర్కొన్నారు. విద్యా వ్యవస్థ పై రాష్ట్ర ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందని ఆగపించారు. కస్తూర్బా గాంధీ ఆశ్రమ పాఠశాలలో స్పెషల్ ఆఫీసర్ ని వసతిగృహం పరిస్థితి పై వివరించినట్లు చెప్పారు. అయినా ప్రిన్సిపల్ తీరులో మార్పు రాలేదని పర్యవసరంగా విద్యార్థినీ ఫుడ్ పాయిజన్ అస్వస్థతకు గురైనట్లు చెప్పారు. ఇందుకు బాధ్యురాలైన ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకుని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుడి ఆర్థిక సహాయం

*చిట్యాల, ఆగస్టు 5 ప్రభాతవార్త :*



మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన పెండ్లి రవి, కంచు చంద్ర మ్మ లు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందారు. మృతుల కుటుంబాలను కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వేర్వేరుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గజ్జి రవి, యూత్ అధ్యక్షుడు రాంబాబు, చిట్యాల టౌన్ యూత్ అధ్యక్షుడు అల్లంరాజు, నాయకులు కొత్తపల్లి రామచంద్ర మూర్తి, గోపగాని శివకృష్ణ, గోల్కొండ మహేష్, ఎలగొండ చిరంజీవి, గోపగాని వెంకటేశ్వర్లు, నీరటి నారాయణ, నాగిరెడ్డి శంకర్, కంచు తిరుపతి, గోరేటి ఓదెలు, గద్దల తిరుపతి, జనార్ధన్, కలవేన ప్రవీణ్, నగరపు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో మాక్ ఎన్నికలు.

*చిట్యాల, ఆగస్టు 5 ప్రభాతవార్త:*

కేంద్రంలోని మోడల్ స్కూల్లో విద్యార్థులకు మాక్ ఎన్నికలను మంగళవారం నిర్వహించారు. గ్రామపంచాయతీ, సాధారణ ఎన్నికలను తలపించేలా మాక్ ఎన్నికలను హెడ్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్, కెప్టెన్ ,వైస్ కెప్టెన్ ఎన్నికలను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు తొలిసారిగా ఓట్లు వేయడం ఎలాగో తెలుసుకుని నివ్వెర పోయారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మేకల రమేష్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాసాల వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు.

# వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలి

## -జిల్లా రెవెన్యూ అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్

మహబూబాబాద్ టౌన్,ఆగస్టు5,(ప్రభాతవార్త):

జిల్లాలోని మీసేవా కేంద్రాల నిర్వహకులు ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా వినియోగదారులకు అందుబాటులో ఉండి సర్వీస్ చేయాలని జిల్లా రెవెన్యూ అధనపు కలెక్టర్ కె.అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వినియోగదారుల నుండి అధనపు రుసుం



వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సర్టిఫికేట్స్ అప్‌లోడ్ చేసే సమయంలో దానికి సంబంధించిన సర్టిఫికేట్‌ను మాత్రమే అప్‌లోడ్ చేయాలని, తప్పుడు సర్టిఫికేట్స్ /మార్ఫింగ్ చేసిన డక్యూమెంట్‌లను అప్‌లోడ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మీసేవ సెంటర్‌కు వచ్చే ధరఖాస్తుదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, అన్‌ఆథరైజ్డ్ లోకేషన్‌లలో మీసేవ సెంటర్‌లను నిర్వహిస్తే అట్టి సెంటర్‌లను రద్దుచేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ఈ డిస్ట్రిక్ మేనేజర్ ప్రశాంత్, రఘుపతి, రాకేష్‌శర్మ, అశోక్‌కుమార్, అన్ని మండలాల మీసేవ కేంద్రాల నిర్వహకులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# జగనతండాలో పోలీసుల కార్డెన్‌సెర్చ్

బయ్యారం,ఆగస్టు5,(ప్రభాతవార్త):



మండలంలోని బాల్యతండా గ్రామపంచాయతీ పరిధిలోని జగనాతండాలో జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు బయ్యారం సిఐ రవికుమార్, ఎస్సై తిరుపతి ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు, నెంబర్‌ప్లేట్ లేని 13టూవీలర్ వాహనాలను, బెల్టుషాపుల్లో రూ.5వేల విలువైన మద్యాన్ని, సీజ్‌చేసి 600లీటర్ల గుడుంబా పానకం, 40లీటర్ల గుడుంబాను సీజ్ చేసినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ రవికుమార్ మాట్లాడుతూ చట్టానికి వ్యతిరేకంగా ఏ కార్యక్రమాలు చేసిన అవి నేరమని చట్టానికి లోబడి ప్రతి వ్యక్తి నడుచుకోవాలని, చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో గార్ల ఎస్సై పాషా, 40మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు ఫీజురాయితీ

మహబూబాబాద్ అగ్రికల్చర్,ఆగస్టు5,(ప్రభాతవార్త):



మహబూబాబాద్ జిల్లావ్యాప్తంగా ఉన్న జర్నలిస్టుల పిల్లలకు ఫీజురాయితీ ఇవ్వాలని టియుడబ్ల్యూజే(ఐజేయు)జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ కోరగా వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఫీజు రాయితీగా అనుమతి ఇచ్చారు. ఈ మేరకు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి సంబందిత రాయితీ పత్రాన్ని యూనియన్ జిల్లా అధ్యక్షులు సి.హెచ్ శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సమస్యపై వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్‌కు, డిఈవోకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని పాఠశాలల యాజమాన్యాలకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ పాఠశాలలకు, పాత్రికేయులకు మధ్య స్నేహపూరిత వాతావరణం కొనసాగేలా జర్నలిస్టుల పిల్లలకు ఫీజు రాయితీ ఇచ్చి సహకరించాలని అన్ని ప్రైవేట్ విద్యాసంస్థలకు విజ్ఞప్తి చేశారు.

# జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య

గార్ల,ఆగస్టు5,(ప్రభాతవార్త):

మండలంలోని పాతపోచారం గ్రామానికి చెందిన షేక్ అంకుష్(41)జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై రియాజ్‌పాషా తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పాతపోచారం గ్రామానికి చెందిన అంకుష్ గత ఐదు సంవత్సరాల నుండి మద్యానికి బానిస కాగా ఈ క్రమంలో పక్షవాతానికి గురికావడంతో మందులు వాడుతూ ఇంటి వద్దనే ఉంటున్నాడు. ఇటీవల ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డిమందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు తెలిపారు. మృతుని సోదరుడు షేక్ రఫీ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి శవాన్ని పోస్టుమార్టం జరిపి వారికి అప్పగించారు.

# ప్రభుత్వ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, ఆగస్టు 5, (ప్రభాతవార్త



బ్యాంక్ ఖాతాదారులు కేంద్ర ప్రభుత్వం అందించే బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ సర్వేశ్వరరావు తెలిపారు. కొమ్మాల యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం నాచినపల్లి గ్రామంలో బ్యాంకులో జరిగే కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, జీవన్ సురక్ష పథకంలో చేరాలని సూచించారు. ఆడపిల్లలకు జీవన్ సుకన్య పథకం, బ్యాంకులో విద్యా రుణం,ముద్ర లోన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఫైనాన్స్ లిటరసీ కోఆర్డినేటర్ తొగిటి బాస్కర్ మాట్లాడుతూ ఫోన్ లకు ఓటీపీ నెంబర్ వస్తే చెప్పవద్దని, ఓటీపీ నెంబర్ చెప్తే అకౌంట్ లో డబ్బులు సైబర్ నేరగాళ్లు దొంగిలిస్తారని తెలియజేశారు. బ్యాంకు వాళ్లు ఎవరు ఓటీపీ నెంబర్ చెప్పమని అడుగరని బ్యాంకు కస్టమర్లు ఎవరు కూడా ఓటీపీ నెంబర్ చెప్పవద్దని అన్నారు. బ్యాంకు గోల్డ్ ఆపరేటర్ తోగిటి బ్రహ్మచారి, శ్రీకాంత్, గీసుకొండ మండల ఎస్ ఎల్ సి శ్రీకాంత్,బ్యాంకు మిత్ర బానోతు శిరీష, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు కొండ్ల ప్రకాష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించిన ఘనత కాంగ్రెస్ దే

## -ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

దుగ్గొండి, ఆగస్టు 5, (ప్రభాతవార్త



అర్హులైన పేదలందరికి రేషన్ కార్డులు అందించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నదని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రం రైతు వేదికలో మంగళవారం రేషన్ కార్డులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన పరచాలన్నారు. అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చేస్తామన్నారు. ఆహార భద్రత కార్డులు రాలేదని ఎవరు అధైర్య పడవద్దని అన్నారు. నిరంతర ప్రక్రియ అన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి పేద వాడికి అందేలా పాటుపడుతామన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వం ఎవ్వరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వలేదన్నారు. రైతులు యూరియాను వ్యవసాయ అధికారులు చెప్పిన మోతాదులో వాడాలన్నారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త పాటుపడాలన్నారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటి చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఆర్డీవో ఉమారాణి, ఎంపిడివో డా.లెక్కల అరుందతి, ఎంఆర్వో రాజేశ్వర్‌రావు, ఏవో మాధవి, డీటీ ఉమారాణి, ఆర్ఐ రాంబాబు, శరత్‌కుమార్, రంజిత్, మురళి, రాజేందర్, నవ్య, ఏఇవోలు హనుమంతు వైజయంతి రాజేష్, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

దుగ్గొండి, ఆగస్టు 5, (ప్రభాతవార్త



ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం సీజనల్ వ్యాధులపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అవగాహన పరచాలన్నారు. ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వఉండకుండా చూడాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. కాచ్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. మన ఇంట్టి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రజలకు సిబ్బంది అందుబాటులో ఉండి అనునిత్యం సేవలందించాలన్నారు. చిన్నపిల్లలకు టీకాలు టీబీ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో గర్భిణీ స్త్రీల నమోదు చేయాలన్నారు. సిబ్బంది సమయ పాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు రాకేష్, భరత్‌కుమార్, పృథ్వీరాజ్, వనమాల, సీహెచ్‌వో సలోమి, హెచ్ఈవో సాంబయ్య, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, ఫార్మసిస్టు విజయలక్ష్మీ, ఏఎన్ఎంలు రజిత, సరిత, ప్రభావతి, బుజ్జమ్మ, సరస్వతి, విజయ, ఆశా కార్యకర్తలు శారద, రమ, శ్రీమాత, సరళ, సునిత తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ స్కూల్లో డైట్ పర్చేస్‌పై సమావేశం

మహబూబాబాద్ ప్రతినిధి,(ప్రభాతవార్త):



రాష్ట్రంలోని అన్ని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్లలో డైట్ పర్చేస్‌పై సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్ర సెక్రటరీ అలుగు వర్షిని ఆయా జిల్లాల కలెక్టర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా నుండి ఇంచార్జ్ కలెక్టర్ లెనిన్‌వత్సల్ టొప్పో, రెవెన్యూ అధనపు కలెక్టర్ అనిల్‌కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పర్చేస్ కమిటీ ద్వారా కొనుగోలు చేయుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, సాంఘిక,మైనార్టీ,ట్రైబల్ శాఖల అధికారులు నర్సింహస్వామి, శ్రీనివాస్, దేశిరాం, డిఈవో రవీందర్‌రెడ్డి, ఇంచార్జ్ వెల్ఫేర్ అధికారిణి శిరీష, ఈడబ్ల్యూఐసి అరుణ్‌కుమార్, సంబందిత హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు టిఎస్ సభ్యత్వ నమోదు

గార్ల,ఆగస్టు5,(ప్రభాతవార్త):




మండలంలోని పిఆర్‌టియు టిఎస్ గార్ల మండలశాఖ అధ్యక్షుడు చింతనిప్పు రమేష్ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ముల్కనూరు, అంజనాపురం, పెద్దకిష్టాపురం, కేజీబీవీ, గార్ల, గోపాలపురం, పుల్లూరు, కొత్త పోచారం పాఠశాలలో సభ్యత్వ నమోదును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మిర్యాల సతీష్‌రెడ్డి మాట్లాడుతూ పిఆర్‌టియు రాష్ట్రశాఖ ప్రాతినిధ్యం మేరకు అన్ని క్యాడర్లలో పదోన్నతుల ప్రక్రియ మొదలైందని, కేజీబీవీ టీచర్లకు మినిమం టైమ్స్ స్కూల్, టీచర్లకు సెలవుల గురించి ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డితో చర్చిస్తానన్నారు. సెప్టెంబర్1న హైదరాబాద్‌లో జరిగే సిపిఎస్ రద్దుకై ఏర్పాటుచేసిన ధర్నాలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అలీ, రమేష్, నాగేశ్వర్‌రావు, సురేందర్‌రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బొగ్గు గనుల వేలంలో బి.ఎం.ఎస్. చెప్పిందే నిజమైంది

**నేటికీ ఐఎన్టియుసి**

**ఐఎన్టియుసిలకు జ్ఞానోదయం**

**వేలంపాటలో పాల్గొనవద్దని**

**తప్పు చేసిన సంఘాలు**

*భూపాలపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఏరియా ఓ సి పి 2 లో గెట్ మీటింగ్ కు సింగరేణి కోల్ మైన్ కార్మిక సంఘ్ వర్కింగ్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ ముఖ్య అతిధులుగా హాజరు కాగ ఈ సమావేశంకు నాగుల రాజయ్య పిట్ కార్యదర్శి అధ్యక్షత వహించారు. సమావేశంలో ముఖ్య అతిథిగా అప్పాని శ్రీనివాస్, బ్రాంచి ఉపాధ్యక్షులు వెలబోయిన సుజెందర్ మాట్లాడుతూ 2019 నుంచే బి.ఎం.ఎస్ అనేక వేదికలపై బొగ్గు గనుల వేలంపాటలో పాల్గొంటేనే సింగరేణికి లాభం అని చెబుతూ వచ్చింది. బిఎంఎస్ జాతీయ నాయకులు బొగ్గు పరిశ్రమల ఇన్చార్జి కొత్త కాపు లక్ష్మారెడ్డి నాయకత్వంలో ఆనాటి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రివర్యులు ప్రహ్లాద్ జోషి, నేటి బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని కలిసి సింగరేణికీ బొగ్గు గనులు కేటాయించాలని కోరగా, వేలంపాటలో పాల్గొంటేనే ప్రతి గని సింగరేణికే కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అయితే ఈ విషయాన్ని బి.ఎం.ఎస్. అనేకసార్లు సింగరేణి యాజమాన్యానికి, ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ, ఆనాటి తెలంగాణ ప్రభుత్వం కె.సి.ఆర్. ప్రభుత్వ హయాంలో పెడ చెవిన పెట్టింది. కొన్ని కార్మిక సంఘాలు ప్రభుత్వాలకు వంత పాడుతూ పట్టించుకోలేదు. అంతేకాకుండా, కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తుందని అసంబద్ధమైన, అబద్ధపు ప్రచారం చేస్తూ కార్మికులను కూడా తప్పుదోవ పట్టించాయి. దాంతో కోయగూడెం, జెవిఆర్ఓసి గనులు ప్రైవేట్‌కు వెళ్లిపోవడానికి కారణమైన ఈ పరిణామానికి బాధ్యులైన కార్మిక సంఘాలు సింగరేణి కార్మికులకు క్షమాపణ చెప్పాలని బి.ఎం.ఎస్. డిమాండ్ చేస్తోంది. బొగ్గు బ్లాకుల వేలంతో లాభాలు....= వేలంపాట ద్వారా బొగ్గు గనులు పొందితే కేవలం 4!! టాక్స్ మాత్రమే రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తుంది. = పాత పద్ధతుల్లో వేలంపాట లేకుండా గనులు కేటాయిస్తే, సింగరేణి 14!! టాక్స్ రూపంలో చెల్లించాల్సి వస్తుంది. = గత ప్రభుత్వాలు రాష్ట్ర ఖజానాను నింపుకోవడానికి సింగరేణి సంస్థను పణంగా పెట్టి కార్మికులను తప్పుదోవ పట్టించాయి. = కేంద్ర ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తుందని తప్పుడు ఆరోపణలు చేసి కార్మికులను మోసం చేశాయి. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జెవిఆర్ఓసి వేలంపాట ద్వారా అవంతిక కంపెనీ పొందడం జరిగింది. కానీ అవంతిక కంపెనీ బొగ్గు ఉత్పత్తి చేయాలంటే ఓవర్ బర్డెన్ వేయడానికి స్థలం లేదు. కోయగూడెం ఓసీ1/70 యాక్ట్ ప్రకారం ప్రైవేట్ సంస్థలు ఉత్పత్తి చేయడం గిరిజన చట్టాలకు విరుద్ధం. ఒకవేళ ప్రైవేట్ సంస్థలు ఉత్పత్తి చేస్తే, 100!! గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాల్సి న బాధ్యత ఉంది. కనుక ఈ రెండు బొగ్గు గనులు సింగరేణికే కేటాయించేలా తగిన చర్యలు తీసుకోవాలని బి.ఎం.ఎస్. యాజమాన్య మరియు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. అదే విధంగా, సింగరేణికి పెండింగ్‌లో ఉన్న .. 39,661,57 కోట్లు వెంటనే వసూలు కోసం కార్మికులు, కార్మిక సంఘాలు సింగరేణి బౌషత్ కోసం ఐక్యంగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని అలాగే బాధ్యత గల గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలను గెట్ మీటింగ్ సమావేశంలో అప్పాని శ్రీనివాస్ గారు డిమాండ్ చేశారు. సింగరేణి కార్మికుల మారుపేర్ల సమస్య పరిష్కారం కార్మికులకు మెరుగైన వైద్యం కోసం కోల్ బెల్ట్ లో కార్మికులకు అందుబాటులో సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మించడం. కార్మికుల స్వంత ఇంటి కల, రెండు గుంటల స్థలం ఇప్పించుట, అన్ని క్యాటగిరిల కార్మికులకు మెరుగైన క్యాడర్ స్కిం లు అమలుచేయడం, నూతన బొగ్గు గనులు, సింగరేణి లో కారుణ్య నియామకాల ద్వారా నూతన ఉద్యోగాల కొనసాగింపుతో పాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చటానికి పోరాటం చేస్తుందని మాతో కలిసి కార్మికులు, పోరాటాలు విజయవంతం చేయటానికి సిద్ధం కావాలని పిలునిస్తున్నాం. పిట్ కార్యదర్శి నాగుల రాజయ్య అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో బిఎమ్ఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షులు వెలబోయిన సుజంధర్ , బ్రాంచి కార్యదర్శి రఘుపతి రెడ్డి, రాసకట్ల సాగర్, సదానందం, తాండ్ర మొగిలి, సారా శ్రీనివాస్, కుమర్ , బ్రాంచి నాయకులు వెంకటేశ్వర్లు మారం లక్ష్మణ్, ఒరమ్ లక్ష్మణ్, రాంచందర్ తో పాటు నాయకులు, కార్మికులు సమావేశంలో పాల్గొన్నారు.




## స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయాలి

*నర్సింహుల పేట... ప్రభాతవార్త5..*



రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో మహబూబాద్ జిల్లాలో అన్ని స్థానాల్లో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ చీకటి మహేష్ గౌడ్ అన్నారు మంగళవారం మండల కేంద్రంలోని మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై అనంతమైన మాట్లాడుతూ బిజెపి పార్టీ ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని గడపగడపకు తీసుకువెళ్లి గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు సురబోయిన సతీష్ స్థానిక సంస్థల ఎన్నికల మండల కన్వీనర్ మెరుగు యాకయ్య మండల ప్రధాన కార్యదర్శి కుమారస్వామి ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి నాయకులు రమేష్ శారద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

**ఎంఈఓ రామ్మోహన్రావు**

*నరసింహులపేట... ప్రభాతవార్త5...*



ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి రామ్మోహన్రావు అన్నారు. మంగళవారం మండల లోని జయపురం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 80 మంది విద్యార్థులకు గ్రామ మాజీ సర్పంచ్ మందుల యాకయ్య విద్యార్థులకు టై బెల్టు పంపిణీ చేయడం పట్ల వారిని అభినందించారు ఈ పంపిణీ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటయ్య గ్రామ కార్యదర్శి వెంకట్రాం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మందుల ఉపేంద్ర మాజీ ఎస్ఎంఎస్ చైర్మన్ చిన్నారెడ్డి సి ఆర్ పి లు వీరన్న రవి ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారమే పిఆర్టియు లక్ష్యం

*నర్సింహులపేట... ప్రభాతవార్త5..*



ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పిఆర్టియుటీఎస్ లక్ష్యం అని పి ఆర్ టి టి ఎస్ మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ అన్నారు మంగళవారం టిపియూఎస్ జిల్లా నాయకులు ఉగ్ర రాములు పి ఆర్ టి యు టి ఎస్ సంఘంలో చేయడం పట్ల ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పి ఆర్ టి యు లక్ష్యంగా ఎల్లప్పుడు కృషి చేస్తుందని ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కోసం కృషి చేసే సంఘానికి ఉపాధ్యాయులు మద్దతు పలకడం అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొండం సంజీవ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు మండల బాధ్యులు మహిపాల్ రెడ్డి యాక సాయిలు శీను కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుండు రాజు

*భూపాలపల్లి, ఆగస్టు 05, ప్రభాతవార్త*



సింగరేణి బిసి ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుండు రాజు ను నియమించినట్లు జనరల్ సెక్రెటరీ రమేష్ మంగళవారం ప్రకటించారు. ఈ మేరకు నియామకపు ఉత్తర్వులను గుండు రాజుకు అందజేశారు. భూపాలపల్లి ఏరియాలోని పర్సనల్ విభాగంలో డివైపిఎం గా పనిచేస్తున్న గుండు రాజును నియమించారు. అసోసియేషన్ నాయకులు నవీన్ కుమార్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో తాగునీటి సమస్య తీరుస్తా

**మాజీ సైనికుడు బానోత్ రాజ్ కుమార్**

*మల్హార్ రావు, ఆగస్టు 5, ప్రభాతవార్త*



మండలంలోని ఆన్ సాన్ పల్లి గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న నీటి ఇబ్బందులను తన సొంత ఖర్చులతో తీర్చడానికి మాజీ సైనికుడు బానోతు రాజ్ కుమార్ ముందుకొచ్చాడు. వివరాల్లోకెళ్తే గ్రామంలో మంచినీటి సరఫరా కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన బోరు మోటార్లు గత కొద్ది నెలలుగా పనిచేయకపోవడంతో గ్రామంలోని ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పంట పొలాల వద్దకు వెళ్లి గృహ అవసరాల కోసం నీరు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడింది. దీనిపై స్పందించిన ఇదే గ్రామానికి చెందిన మాజీ సైనికుడు తన సొంత ఖర్చులతో బోరు మోటార్లను మరమ్మతు చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తానని తెలిపారు. గ్రామంలోని సమస్యపై రాజకుమార్ స్పందించిన తీరును పలువురు అభినందించారు.

## ఘనంగా నవీన్ జన్మదిన వేడుకలు

*చిట్యాల, ఆగస్టు 5 ప్రభాతవార్త:*

బి ఆర్ ఎస్ యూత్ మండలాధ్యక్షుడు తౌటం నవీన్ జన్మదిన వేడుకలను మండల కేంద్ర ంలో యూత్ నాయకులు ఘనంగా జరిపారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ నాయకులు నేపాలి రాజేష్, రాకేష్, ముడతనపల్లి రాజు, బుర్ర నాగరాజు, మేడిపల్లి శ్రీనివాస్, బోయిని సతీష్, కటుకూరి రాజేందర్, జంగాపల్లి సతీష్, చిలుముల రాజేష్, మోలుగురి రాకేష్, పుల్యాల సురేష్, ముదిగొండ భాస్కర్, కంకటి విజయ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ

*ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 5*



పేదల ఆకలి బాధలు అర్థం చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పథకం ప్రారంభించారని దానికి అనుగుణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందిస్తున్నారని కాంగ్రెస్ జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్ అన్నారు మండలంలోని చిన్ననాగరం గ్రామంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్ తో కలిసి గ్రామపంచాయతీ మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్, మండల నాయకులు దాసరి ప్రకాష్, కొయ్యటి యాకాంతం, బైరు వేణు, బొమ్మెర రమేష్, గుండ్ల యాకయ్య, బండారి జంపయ్య, బైరు నాగన్న, లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా రైతు రాజ్యంఅధికారుల నిరక్ష్యం రైతుల కు షాపం

కొత్తగూడ ఆగస్టు 05 ప్రభాత వార్త



వ్యవసాయ అధికారుల నిరక్ష ్యం వల్ల మండల రైతులకు ఒక శాపంగా మారింది. మండలం లోని రైతులకు సకాలంలో అందించవలసిన యూరియా తీసుకరాకపోవడం వల్ల రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ఒకపక్క వరి నాట్లు, మరోపక్క మొక్కజొన్న , పత్తి పంటలకు కావాల్సినంత యూరియా దొరకకపోవడంతో రైతులు నానా తిప్పలు పడుతున్నారు. మండలంలోని పోగాళ్ళపల్లి వ్యవసాయ సహకార సంఘం ఒకటే ఉండటం వల్ల మండల రైతులు వదలాది మంది వ్యవసాయ కేంద్రానికి యూరియా కు జరుగుతుందన్నారు. దీనికి సంబంధించి యూరియా తక్కువ రావడం వల్ల గ్రామాల నుండి రైతులు అధిక సంఖ్యలో తరలి రావడం జరుగుతుందన్నారు.అయితే దీనికి సంబంధించి అధికారులు ఒక్కటే కౌంటర్ ఏర్పాటు చేయడం, ఆధార్ కార్డుకు 5 బస్తాలు యూరియా ఇవ్వాల్సి వుంది కానీ రెండు, లేద మూడు బస్తాలు ఇస్తున్నారని, రైతులు బారులు తీరి రా్ర తి భవన్లు ఇక్కడనే నిరీక్షి ంచడం జరుగుత ుందన్నారు. అందుకు గత కొన్ని రోజుల నుండి మండల రైతులు రెండు కౌంటర్లను ఏ ర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయినా అధికారులు పట్టించుకోకపోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు సంబంధిత సిబ్బందితో మరో కౌంటర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పొద్దటి నుండి రాత్రి వరకు నిరీక్షి ంచిన కొంతమందికి యూరియా దొరుకుక పోవడంతో నిరక్ష ్యంగా వెళ్లడం జరుగుతుంది దీనికి స్థానిక ఎమ్మెల్యే చోరవ చూపి మరోక కౌంటర్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# బహుళ రంగాలలో బిజెపి సర్కార్ ముందంజ

కేసముద్రం, ఆగస్టు 5, ప్రభాతవార్త

కేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం బహుళ రంగాల్లో ముందంజలో ఉందని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు. బిజెపి చేపట్టిన మహాసంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేసముద్రంలోని 56వ బూత్‌లో మంగళవారం నిర్వహించిన ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గడచిన దశాబ్ద కాలంలో దేశంలో బిజెపి ప్రభుత్వ ఆధ్వర్యంలో వ్యవసాయం, పరిశ్రమలు, ఎంఎస్ఎంఇలు, రైల్వేలు, రోడ్డు మార్గాలు, సాంకేతిక రంగాల వంటి వివిధ రంగాలలో ఎంతో ప్రగతిని సాధించడం జరిగిందన్నారు. ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులు ప్రతిరోజు 100 ఇండ్లను సందర్శించి బిజెపి ప్రభుత్వ విజయాలను, అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరంచాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను కూడా ప్రజల ముందు ఎండగట్టాలన్నారు. ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా చిరు వ్యాపారులను కలిసి యుపిఐ పేమెంట్స్, ముద్ర రుణాల గురించి అడిగి తెలుసుకున్నారు. మోడీ ప్రభుత్వ



విజయాల కరపత్రాలను పంపిణి చేసారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిజెపికి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు వల్లభు వెంకటేశ్వర్లు, రాష్ట్ర, జిల్లా నాయకులు వద్దిరాజు రాంచందర్‌రావు, పొదిల నర్సింహారెడ్డి, మండలపార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఉప్పునూతుల రమేష్, బోగోజు నాగేశ్వరచారి, భువనగిరి ఉపేందర్‌లతో పాటు మహేందర్‌రెడ్డి, వెంకటేష్, చంద్రకళ, వెంకట్‌రెడ్డి, భాస్కర్, రాములు, వెంకన్న మధు, సంపత్‌రెడ్డి, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి

భువనగిరి రూరల్ ఆగస్టు 5 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద జర్నలిస్టులకు ఇండ్లు నిర్మించి ఇవ్వాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ అన్నారు. మంగళవారం టి జేయు జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్నారని, ఇప్పటివరకు జర్నలిస్టులకు సొంత ఇల్లు లేక అద్దె గృహాల్లో జీవనం సాగిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు కట్టించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్న బత్తిని మత్యాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోపరాజు వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి రెహమాన్, జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సిరిల్, జిల్లా కార్యవర్గ సభ్యులు జి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సీఐకు సన్మానం

ఆత్మకూరు(ఎం), ఆగస్టు 5 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ లింగయ్య ను మంగళవారం సన్మానించారు. మంగళవారం నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో నూతన సీఐగా బాధ్యతలు చేపట్టిన లింగయ్యను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తామని, ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేస్తూనే చట్టాన్ని ఉల్లంఘించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తానని, నిషేధిత గుట్కా, గంజాయి విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా ఆపద సమయంలో డయల్ 100 నెంబర్ కు ఫోన్ చేసి పోలీసుల సహాయాన్ని పొందాలని ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందజేయాలని యువజన మండలి సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు దొంతరబోయిన మురళీ కృష్ణ,యాస మహేందర్ రెడ్డి, యువజన మండలి సభ్యులు బూడిద శేఖర్ గౌడ్, తవిటి రాజు, ఎలాగందుల మహేష్, చిత్తర్ల అనిల్ గౌడ్, కూరెళ్ళ వినయ్, గడ్డం సతీష్ గౌడ్, నాతీ మల్లికార్జున్ గౌడ్, కోల అఖిల్, మాద నరేష్, కందడి మధు, దిగ్గోజు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీఎల్ పరిశ్రమ సహకారంతో విద్యా వాలంటీర్ల నియామకం

చిట్యాల రూరల్, ఆగస్టు 05, ప్రభాతవార్త

:ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయాలనే లక్ష ్యంతో ఎంపీఎల్ పరిశ్రమ విద్యా వాలంటీర్లను నియమించింది. గ్రామస్తుల అభ్యర్థన మేరకు 202526 విద్యా సంవత్సరానికి గాను చిట్యాల మండలంలోని వట్టిమర్తి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ముగ్గురు, నేరడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఒకరిని నియమించారు. . ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు జోగారావు, కరుణాకర్, వినయ్ రెడ్డి, సాగర్ల నరేష్ యాదవ్, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, బెల్లం నర్సిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# నేడు మెగా జాబ్ మేళా

కొత్తగూడ ఆగస్టు 05 ప్రభాతవార్త

డీ ఏ ఏటూరినాగారం పీ ఓ చిత్ర మిశ్రా ఆదేశాల మేరకు మండంలో నేడు నిర్వహించే మెగా జాబ్ మేళా కు కొత్తగూడ, గంగారం మండ లల్లో ని ఆదివాసీ, గిరిజన కుల పెసా చట్టం పెద్దలు, మాజీ సర్పంచ్ లు , ఉపాధ్యక్షులు, కార్యదర్శులు మరియు మొబిలైజర్లు మెగా జాబ్ మేళా విజయవంతం చేయాలని పెసా జిల్లా కోఆర్డినేటర్ కొమురం ప్రభాకర్ పిలుపు నిచ్చారు.

# కొత్తగూడ ఎస్సైగా రాజ్ కుమార్ యాదవ్

కొత్తగూడ ఆగస్టు 05 ప్రభాత వార్త



నూతన ఎస్సై గా రాజ్ కుమార్ యాదవ్ ఖమ్మం ఉమ్మడి జిల్లాలోని ఏడూర్ల బయ్యారంలో విధులు నిర్వహించారు. విధి నిర్వహణలో భాగంగా బదిలీపై కొత్తగూడ పోలీస్ స్టేషన్ లో మంగళవారం బాధ్యతలు చేపట్టారు.

# మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన గిరిజనేతరుడు పై కఠిన చర్య తీసుకోవాలి

కొత్తగూడ ఆగస్టు 05 ప్రభాత వార్త



మండలం లోని, కొత్తపల్లి గ్రామంలో ఆదివాసీ రైతు మోకాళ్ళ సుధీర్ కు సంభందించిన వ్యవసాయ భూమి లో వేసిన మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన గిర్జనేతర పెట్టుబడి దారి ఐన వెలమ కులపు దోపిడీ దారుడు, ఢిల్లీ మోహనరావు పై ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆగబోయిన రవి డిమాండ్ చేశారు. ఆదివాసీ ప్రపంచ దినోత్సవం చేసుకునే ముందే ఆదివాసీ ల పై ఈ దమణ కాండ చేయడం విచారకరంగా వుందనారు. ఆదివాసులు గర్జనేతర ఆగడాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలనీ,అధికార యంత్రాంగం కూడా అలసత్వం వహించకుండా,చర్యలు తీసుకోవాలి అన్నారు. ఆయన వెంట ఉద్యోగ సంఘ అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం, బాధితులు సుధీర్ ఉన్నారు.

# సీతానాగారం రోడ్డు బాగు చేయించండి

గూడూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త

మండలంలోని భూపతిపేట నుండి సీతానాగారం మీదుగా భీమునిపాదం జలపాతం ప్రాంతానికి వెళ్ళే రోడ్డు గుంతలమయమై పూర్తి అధ్వాన్నంగా తయారైందని, ఈ రోడ్డు బాగు చేయించేందుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ మండల కన్వీనర్ మాలోతు రవీందర్ డిమాండ్ చేసారు. గోతులమయమైన ఈ రోడ్డు వల్ల ఆయా గ్రామాల ప్రజలు, పాఠశాలలకు వెళ్లే పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అత్యవసర వైద్య సహాయం కోసం అంబులెన్స్‌లు వెళ్లాలన్నా ఈ రోడ్డుపై ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా ఈ రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని రవీందర్ కోరారు.చీ

# దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

గూడూరు, ఆగస్టు 5, ప్రభాతవార్త

మండలంలోని సీతానాగారం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు బాలాజీపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పిఆర్‌టియుటిఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రవిచంద్ర, వెంకటేశ్వర్లు కోరారు. ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలకు చెందిన విద్యార్థిని ఒక సదుద్దేశ్యంతో మందలించినందుకు దానిని వ్యక్తిగతంగా తీసుకొని విద్యార్థి కుటుంబ సభ్యులు ఉపాధ్యాయుడిపై దాడి చేయడం అమానుషమన్నారు. ఇలాంటి సంఘటనలు సమాజంలో విద్యా వ్యవస్థపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీస్తాయన్నారు.

# విద్యార్థుల సంక్షేమంలో అలసత్వాన్ని సహించబోము

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-మొగుళ్లపల్లి కేజీబీవి పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**

**-విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కలెక్టర్**



ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

విద్యార్థుల సంక్షేమంలో అలసత్వాన్ని సహించబోమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హెచ్చరించారు. మంగళవారం మొగుళ్లపల్లి మండలం కొర్కిశాలలోని కెజిబివి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సోమవారం పురుగుపడిన అల్పాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనపై కలెక్టర్ విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆహార నాణ్యతలో నిర్లక్ష్యం వహించిన నలుగురు వంటమనుషులు ఉమాదేవి, రజిత, సరిత, లక్ష్మిలను సస్పెండ్ చేసినట్లు తెలిపారు. కొత్తగా నియమితులైన వంటవాళ్లతో ముఖాముఖి మాట్లాడి మంచిగా వంట చేయాలని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని నాణ్యతకు కట్టుబడాలని, పాడైన బియ్యం, సరుకులు వినియోగించొద్దని స్పష్టం చేశారు. జిల్లాలోని 62 సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు వారి సమస్యలను తెలియచేయడానికి వీలుగా ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఫిర్యాదుల బాక్స్ కు తాళం వేయాలని విద్యార్థులు తమ సమస్యలను ఆ పెట్టెల్లో స్వేచ్ఛగా వ్రాసి వేయాలని, ప్రతి వారం వాటిని తెరచి సమస్యలు గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అలాగే విద్యా శాఖ కార్యాలయంలో 9949194492, 9000996933, 9441924901 కంట్రోల్ రూము నంబర్లు ఏర్పాటు చేయాలని ఈ నంబర్లకు నేరుగా కాల్ చేసి ఫిర్యాదులు చేయవచ్చని చెప్పారు. అందిన సమాచారం గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి భోజనం చేశారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. అల్పాహారంలో పురుగుపడిన ఘటనపై ఎస్ ఓ కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని డీఈఓకు సూచించారు. 8, 9, 10వ తరగతులను పరిశీలించి విద్యార్థులతో ఆహార నాణ్యత అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాఠాలు చదివించి వారి ప్రతిభను అభినందించారు. ఇంకా మెరుగయ్యేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. 10వ తరగతి విద్యార్థిని పూజశ్రీ భవిష్యత్తులో తాను ఐపీఎస్ అధికారిని కావాలన్న ఆకాంక్షను వెల్లడించగా, కలెక్టర్ అభినందిస్తూ లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదవాలని, అపుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమని ప్రోత్సహించారు. అంతకు ముందు విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో విడివిడిగా సమావేశం నిర్వహించి మీ పిల్లలు బాగా చదుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక అధికారులు ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. ప్రతి హాస్టల్ లో విద్యార్థులు, ఉపాధ్యాయులతో ఫుడ్ కమిటీ ఏర్పాటు చేశామని, ఆహార నాణ్యతను పరిశీలించాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి మెరుగయ్యే వరకు ఆరోగ్య శిబిరం కొనసాగాలని అన్నారు. ఆరోగ్య శిబిరం లో అత్యవసర మందులు పరిశీలించారు. ఇంటికి వెళ్లిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నివాకబు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఇంఛార్జి వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవి, తహసీల్దార్ సునీత, ఎంపిడిఓ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులు విచారణ వేగవంతం చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో

భూభారతి దరఖాస్తులు విచారణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నుండి భూభారతి దరఖాస్తుల పరిశలశీలనపై తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటి వరకు పరిశీలించిన భూ భారతి దరఖాస్తులను భూ భారతి పోర్టల్ లో అప్లోడ్ చేయాలని అప్లోడ్ చేసిన దరఖాస్తుల వివరాల నివేదిక అందజేయాలని ఆదేశించారు. పరిశీలించిన దరఖాస్తుల వివరాలను భూ భారతి పోర్టల్ లో అప్లోడ్ చేయవలసి ఉంటుందనీ కాబట్టి ఆలస్యం కాకుండా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి సోమవారం భూ భారతి దరఖాస్తు లపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని ప్రభుత్వ ఆదేశం ప్రకారం నిర్దేశిత సమయానికి పూర్తి చేయని తహసీల్దార్లు పై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డీఓ రవి, అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



# విపత్కర పరిస్థితులలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**రాష్ట్ర రెవెన్యూ (విపత్తు నిర్వహణ) ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్.**

**సమ్మక్క సాగర్ బ్యారేజ్ నుక్షేత్ర స్థాయిలో పరిశీలించిన..స్పెషల్ సీఎస్.**

**వరద నివారణకు ప్రణాళిక ఉండాలన్న ఎన్డిఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్ దామోదర్ సింగ్.**

**విపత్తులను ఎదుర్కునేందుకు సమర్థవంతమైన ప్రణాళిక సిద్ధమన్న.. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త

ములుగు జిల్లా పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం ములుగు జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కు రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ ఇచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు. ప్రస్తుత వర్షాకాలం నేపథ్యంలో వరద ముంపు వల్ల రానున్న విపత్తులపైజిల్లాలో అధికారులు తీసుకుంటున్న చెర్యపై విపత్తు నిర్వహణ స్పెషల్ సిఎస్ వచ్చారని తెలిపారు.

**అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి. అరవింద్ కుమార్, స్పెషల్ సిఎస్.**

కన్నాయిగూడెం మండలం తుపాకులగూడెం సమ్మక్క సాగర్ బ్యారేజ్ ను స్పెషల్ సిఎస్ అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్రమిశ్రాతో కలసి పరిశీలించారు. ఏటూరునాగారం




ఐటిడిఏ సమావేశ మందిరంలో మంగళవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఐటిడిఏ పిఓ చిత్రమిశ్రా, ఏఎస్పి శివంఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవెన్యూ సి. హెచ్ మహేందర్ జి లతో కలిసి వర్షాకాలంలో వరద ముంపు ప్రభావిత ప్రాంతాల్లో తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. గతంలో వరద ముంపు సమయంలో ప్రజలు పడిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చూడాలన్నారు. వర్షాకాలంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రాణ, నష్టం జరుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. సకాలంలో స్పందించకపోతే చిన్న సమస్య కూడా పెద్ద విపత్తుగా మారే ప్రమాదం ఉందని అధికారులను హెచ్చరించారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లాలో ఎన్డిఆర్ఎఫ్, జిల్లా అగ్నిమాపక శాఖ బృందాలు ముంపు ప్రాంతాల నుండి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమన్వయంతో చర్యలుతీసుకోవాలన్నారు. ఆధికారులతో వాట్స్ అప్ గ్రూప్ ఏర్పాటుచేసి అప్రమత్తంగా ఉంటూ చర్యలు చేపట్టాలన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున తాగునీరు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

**విద్యార్థులతో కలిసిమధ్యాహ్నం భోజనం చేసిన ....స్పెషల్ సీఎస్.**

ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాల ను స్పెషల్ సీఎస్, కలెక్టర్, పి ఓ తో కలిసి సందర్శించి, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు..

**వరద నివారణకు ప్రణాళిక ఉండాలి. దామోదర్ సింగ్,**



ఎన్డిఆర్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్. ముందస్తుగా వరద నివారణ ప్రణాళికలను రూపొందించినప్పుడు సునాయసంగా వరదనుండి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించుకోవచ్చునని అన్నారు.

**విపత్తులను ఎదుర్కొనేందుకు సమర్థవంతమైన ప్రణాళిక సిద్ధం. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్,**

వర్షాకాలంలో తక్షణ చర్యలకు అవసరమైన సిబ్బంది, వాహనాలు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ముందుగానే సమర్థవంతమైన ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. సత్వర సహాయార్థం జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. జిల్లాలో ఎన్డిఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ బృందాలతో సేవలు వినియోగించుకోనున్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఎప్పటికప్పుడు సానిటేషన్ నిర్వహణతో పాటు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు. లోతట్టు ప్రాంతాల్లో తాగునీటి కలిషితం కాకుండా ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు తెలిపారు. భారీ వర్షాలు కురిసే క్రమంలో ప్రజలను సురక్షితంగా పునరావాస కేంద్రాలకు తరలించి వారికి బెడ్ షీట్లు ఆహారం అందించేలా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. శిథిల భవనాలకు నోటీసులు జారీ, వారిని తక్షణమే ఖాళీ చేయించడం జరుగుతున్నదని అన్నారుపిఓ చిత్ర మిశ్రా మాట్లాడుతూ ఐటిడిఏ కార్యాలయంలో టోల్ ఫ్రీ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, వర్షానికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్న సత్వరమే సహాయం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ సిఎస్ అరవింద్ కుమార్, జిల్లా కలెక్టర్, ఆర్డీఓ వెంకటేష్, ఏపిఓ వసంతరావు, జిల్లా ఇరిగేషన్ శాఖ అధికారి అప్పల నాయుడు, పంచాయితి రాజ్ ,అగ్నిమాపక ,ఆర్ డబ్లు ఎస్, అగ్రికల్చర్, సివిల్ సప్లై, విద్యుత్, వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

**- వైద్యులు అప్రమత్తంగా ఉండాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

వర్షాకాల నేపథ్యంలో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అదేవిధంగా వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు. మంగళవారం ఘనపూర్‌లోని తెలంగాణ సాంఘిక ఆశ్రమ పాఠశాల/హాస్టల్ ను కలెక్టర్ రిజ్వాన్ భాషా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ హాస్టల్లో సానిటేషన్ నిర్వహణ, అలాగే వంటగదిని పరిశీలించారు. వర్షాకాల నేపథ్యంలో పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, వర్షపు నీరు ఎక్కడ ఆగకుండా చూడాలన్నారు. పిచ్చిమొక్కలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలన్నారు. వంటగదిని పరిశీలిస్తూ వంటకు ఉపయోగించే ప్రతి వస్తువు నాణ్యతతో ఉండాలని, తాజా కూరగాయలను మాత్రమే వాడాలని..మెనూ ప్రకారం భోజన తయారీ ఉండాలన్నారు. వంటకి ముందు, ఆ తరువాత



కూడా వంటగదిని నీట్‌గా కడిగి పెట్టి నీట్‌గా పెట్టుకోవాలన్నారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ వందశాతం ఉత్తీర్ణత వచ్చేలా కష్ట పడాలన్నారు. ఇబ్బందిగా ఉండే సబ్జెక్ట్‌లా మీద మరింత ఫోకస్ పెట్టి చదవాలన్నారు. ఎలాంటి మొహమాటం లేకుండా అర్థం కానీ పాఠాలను ఉపాధ్యాయులను అడిగి డౌట్స్ క్లియర్ చేసుకోవాలన్నారు. కంప్యూటర్ క్లాస్‌రూమ్‌లో ఉన్న విద్యార్థులు ఏం నేర్చుకుంటున్నారు, ఎలా నేర్చుకుంటున్నారని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం సిహెచ్‌సీని సందర్శించి ఓపి రిజిస్టర్ను, సిబ్బంది రిజిస్టర్ను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు. ఓపి కొచ్చే ప్రతి పేషెంట్ కి మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా పరీక్షలు జరపాలన్నారు. ముందస్తుగా మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఇన్‌పేషేంట్ వార్డ్‌ను సందర్శించి వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్‌లు అందుబాటులో ఉంటున్నారా.. మందులు సమయానికి ఇస్తున్నారా అని పేషేంట్‌లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంనీ (పిఏసిఎస్) తనిఖీచేసి పలుసూచనలు చేశారు. ఒకే రైతు గనుక రిపీటెడ్‌గా వచ్చినట్లయితే వారిని గుర్తించి డాక్యుమెంట్స్ పరిశీలించి వెరిఫై చేసిన తరువాతనే వారికి యూరియా ఇవ్వాల్సిందిగా సూచించారు. జిల్లాలో యూరియా సరిపడ ఉందని ఎక్కడ కూడా కొరత అనేది లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారిని, తహసీల్దార్, వైద్య, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్‌కు సరిపడినంత యూరియా అందుబాటులో ఉంది

**- కలెక్టర్ సత్యశారద**

*ఖానాపురం, ఆగస్టు 5, ప్రభాతవార్త*

రైతులకు ఖరీఫ్ సీజన్‌కు అన్ని పంటలకు సరిపోయేంత యూరియా అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ సత్యశారద అన్నారు. మండలంలోని బుదరావుపేట గ్రామంలో గల పిఏసిఎస్‌ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ రైతులు అధైర్య పడోద్దని జిల్లాలో యూరియా నిల్వ ఉందని అన్నారు. ప్రతి రైతుకు యూరియా సరఫరా చేయడం జరుగుతుందని అన్నారు. పిఏసిఎస్‌లో క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసి ఫోన్‌పేల ద్వారా రైతులకు యూరియా సరఫరా చేయాల్సిందిగా అధికారులకు సూచించారు. బుదరావుపేటలో రైతుల తాకిడి ఎక్కువగా





ఉన్నందున పిఏసిఎస్ సెంటర్‌ను మరో సెంటర్‌ను ఏర్పాటు చేయాలని అగ్రికల్చర్ జేడికి ఎప్పారు. ఏరువాక సాగుబడి పంటలు ఆరోగ్య దీపికి కార్డులను ప్రతి ఒక్క రైతుకు అందించాలని ఆ కార్డుతోనే పిఏసిఎస్ సెంటర్‌కు రావాల్సి ఉంటుందని కలెక్టర్ రైతులకు సూచించారు. ప్రతి రైతు ఎకరానికి ఎంత యూరియా వాడాలి ఏమేం జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు సూచనలు ఇచ్చే విధంగా ఉపయోగ పడుతుందని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు విద్యా బోధన విషయంలో ఏఐ టెక్నాలజిని ఉపయోగిం చాలి మండలం లోని బుదరావుపేట గ్రామంలో జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ మహాత్మగాంధీజ్యోతిరావు బాపులే పాఠశాలలను కలెక్టర్ సత్యశారద మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మధ్యాహ్నభోజన వంటల్లో కూరగాయల నాణ్యత ప్రమాణాలను పాటించాలని అన్నారు. స్కూల్లో పిల్లలకు విద్యను అందించే విధానాన్ని తెలుసుకున్నారు. టీచర్లు మాత్రమే పాదరక్షలతో క్లాసు రూమ్‌లకు వెళుతున్నారని, పిల్లలు కూడా పాదరక్షలు ధరించే క్లాస్‌రూమ్‌లకు వెళ్లాలని అన్నారు. విద్యార్థులకు సబ్జెక్టు మీద పట్టు ఎలా ఉందో తెలుసుకోవడానికి పిల్లలను హింది, ఇంగ్లీషు పాఠ్యంశాలను చదివించారు. కంప్యూటర్ ల్యాబ్‌లలో నిరూపయోగంగా కంప్యూటర్‌లు ఉన్నందుకు ల్యాబ్ ఇంచార్జిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డిజిటల్ ప్యానల్, కంప్యూటర్‌లను రిపేర్ చేయించి వాడకంలోకి తీసుకురావాల్సిందిగా సూచించారు. భోజన శాలను స్టోర్ రూమ్‌లను పరిశీలించి పిల్లలతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు. మధ్యాహ్నభోజనం విషయంలో మహాత్మజ్యోతిబాపూలే ఆశ్రమ పాఠశాలలో కారం తగ్గించాలని అన్నారు. పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భోజన విషయంలో, విద్యాభోదన విషయంలో కాని ఏ సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత ప్రిన్సిపాల్‌దే అని పిల్లల పట్ల నిబద్ధత కలిగి ఉండాలని ప్రిన్సిపాల్ జయశ్రీకి సూచించారు. కుల్లిన కూరగాయలను సరఫరా చేసినందుకు గాను కాంట్రక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అగ్రికల్చర్ జేడి అనురాధ, తహసీల్దార్ రమేష్, ఏవో శ్రీనివాస్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరు అధికారుల సస్పెండ్

**టీజీఎన్పీడీసీఎల్ యాజమాన్యం ప్రకటన**

*ఖమ్మం, ఆగస్టు 05, ప్రభాత వార్త :*

ఖమ్మం సర్కిల్ లోని తిరుమలాయపాలెంలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్. భాస్కరరావు, ఏ. ఎల్.ఎం.యు. జగత్ జీవన్ లు అవినీతికి పాల్పడడంతో సస్పెండ్ చేస్తూ టీజీఎన్పీడీసీఎల్ యాజమాన్యం తెలిపింది. చింతల్ తండా రైతులు కొత్త వ్యవసాయ సర్వీసుకు దరఖాస్తు చేసుకోగా, మంజూరు చేసే విషయంలో లక్ష రూపాయలు డిమాండ్ చేసి రూపాయలు 90,000 తీసుకున్నట్లు విజిలెన్స్ ఎంక్వయిరీ లో వెల్లడైందని పేర్కొన్నారు. వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించే విషయంలో ఎటువంటి అవినీతి ఆరోపణలకు పాల్పడితే ఉపేక్షి ంచేది లేదని, వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా టీజీ ఎన్పీడీసీఎల్ యాజమాన్యం తెలిపింది. ఆర్. భాస్కర్ రావు, యు. జగత్ జీవన్ పై డిపార్ట్మెంటల్ ఎంక్వయిరీ చేపడుతున్నామని స్పష్టం చేసింది. ఎవరైనా అవినీతికి పాల్పడితే తెలియజేయాలని ఈ సందర్భంగా యాజమాన్యం కోరింది. ఫోన్ నెంబర్ 9281033233 లో సంప్రదించాలని తెలిపింది.

# విద్యార్థుల భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్ని వసతి గృహాలల్లో విద్యార్థులకు అందిస్తున్న భోజనంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మన్నారు. మంగళవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ నుండి వసతి గృహాల జిల్లా అధికారులు, వసతి గృహాల పర్యవేక్షణ ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడిఓ లు, వార్డెన్స్ తోవీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్దేశిత మెనూ పాటించాలని తెలిపారు. వంట గదులు, సామాన్ల భద్ర పరచు గదులు, పారిశుధ్యం నిర్వహణ, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులు, ఆర్.ఓ ప్లాంట్లు పనితీరు, కూరగాయలు, మాంసం, పప్పుల సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి మూడు రోజులకు ఒక్కసారి ప్రత్యేక అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని అన్నారు. బయటి నుండి వచ్చే భోజనం ఇతర పదార్థాలు వసతి గృహాలల్లోకి అనుమతించకూడదని, బయటి తిను పదార్థాల వల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ముగ్గురు విద్యార్థులు, ఇద్దరు ఉపాధ్యాయులతో కలిపి ఫుడ్ కమిటీ ఏర్పాటు చేయాలని విద్యార్థులకు భోజనం అందించే ముందు ఫుడ్ కమిటీ సభ్యులు భోజనం చేసి భోజనం నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి 10 రోజులకు ఒక్కసారి గ్రామాల లోని, వసతి గృహాలలోని మంచి నీటి ట్యాంకులను పరిశుభ్రం చేపించాలని స్పష్టం చేశారు. వసతి గృహాలలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిసరాల్లో పిచ్చి మొక్కలు, వ్యర్థాలు తొలగించి పరిశుభ్రం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పనపై ప్రత్యేక దృష్టి సారించిందని ఏదేని సంఘటన జరిగితే జిల్లాకు చెడు పేరు వచ్చే అవకాశం ఉందని అన్నారు. ప్రత్యేక అధికారులు వసతి గృహాలను దత్తతు తీసుకున్నట్లు ప్రతి విషయాన్ని నిశితంగా గమనించాలని, వాళ్ళు మన పిల్లలు అనుకుని సౌకర్యాలు. పర్యవేక్షణ చేయాలన్నారు. సమస్యలు ఉంటే తక్షణమే పై అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గూగుల్ ఫామ్ లో గుర్తించిన సమస్యలపై నమోదు చేయాలని అన్నారు. రాత్రి వేళల్లో సిబ్బంది ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల ఆరోగ్య దృష్ట్యా అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఆర్ ఓ వాటర్ ప్లాంట్లను తనికి చేయాలని సూచించారు. ప్రత్యేక అధికారుల పరిశీలనను జిల్లా కేంద్రం నుండి మానిటరింగ్ చేయడం జరుగుతుందని, నిరక్ష ్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి శుక్రవారం ఫుడ్ విత్ చిల్డ్రన్ కార్యక్రమం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్మ, ప్రత్యేక అధికారులు, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9న ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

**- ఆదివాసీ నాయకులు సిద్ధబోయిన.శ్రీకాంత్**

*కరకగూడెం,ప్రభాత వార్త:*

మండలంలోని బట్టుపల్లి వీరాపురం క్రాస్ రోడ్ కొమరం భీం సెంటర్లో ఆగస్టు 9వ తేదీన జరుగు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని అన్ని ఆదివాసి సంఘాలతో కలిసి జయప్రదం చేయుటకు ప్రతి గ్రామం నుంచి యువత కదిలి రావాలని ,ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసుల దినోత్సవం పండగగా ప్రతి ఇంట పండగలా సంస్కృతి సాంప్రదాయాలను ఆదివాసీల అస్తిత్వాన్ని హక్కులను పరిరక్షణకై పోరాటాలు చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ తరపున సిద్ధబోయిన శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలకు ప్రభుత్వం అధికారికంగా వేడుకలు నిర్వహించాలని ప్రత్యేక నిధులు కేటాయించి హక్కులు చట్టాలపై సమీక్ష చేయాలని ఆగస్టు 9న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసుల అభివృద్ధి కోసం ప్రత్యేక ఆర్థిక పాలసీలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆదివాసి ఎమ్మెల్యేలు మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకొని ప్రత్యేక నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం చే అధికారికంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని దగ్గరుండి జరిపి జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.